పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక
కరీంనగర్ సంపుటి:11 సంచిక:322 శుక్రవారం 25-09-2026 ఎడిటర్: కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు:04 వేల:04

రిపోర్టర్లు కావలెను
పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136

# ఏపీ ప్రజలకు అవసరమైన వార్త..
# జనవరి నుండి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని!

8 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంజీవని అమలుపైన ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.

8 రాష్ట్రంలోని కుప్పంలో సంజీవని ప్రాజెక్ట్ ను పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రారంభించిన ఏపీ ప్రభుత్వం కుప్పంలో పైలెట్ ప్రాజెక్ట్ రిజల్ట్ బాగా రావటంతో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే పనిలో ఉన్నారు.

8 ముఖ్యంగా సంజీవని ప్రాజెక్ట్ ద్వారా వ్యాధుల ముందస్తు గుర్తింపు, నివారణ, చికిత్స విధానంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారు.

8 ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా జనవరి నుంచి సంజీవని ప్రాజెక్టును అమలు చేసేందుకు అవసరమైన ముందస్తు చర్యల్ని వేగవంతం చేసినట్లు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ శుభవార్త చెప్పారు.



2లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంజీవని అమలుపైన ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. రాష్ట్రంలోని కుప్పంలో సంజీవని ప్రాజెక్ట్ ను పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రారంభించిన ఏపీ ప్రభుత్వం కుప్పంలో పైలెట్ ప్రాజెక్ట్ రిజల్ట్ బాగా రావటంతో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే పనిలో ఉన్నారు. ముఖ్యంగా సంజీవని ప్రాజెక్ట్ ద్వారా వ్యాధుల ముందస్తు గుర్తింపు, నివారణ, చికిత్స విధానంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా జనవరి నుంచి సంజీవని ప్రాజెక్టును అమలు చేసేందుకు అవసరమైన ముందస్తు చర్యల్ని వేగవంతం చేసినట్లు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ శుభవార్త చెప్పారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్ల దగ్గర నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల వరకు సంజీవని అమలు కోసం సన్నద్ధమవుతున్నారని చెప్పారు.

## కొత్త సదుపాయాలు ప్రారంభం, అలిపిరి కేంద్రంగా ఇక



} తిరుమలలో భక్తులకు అందుతున్న సదుపాయాల పైన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కీలక అంశాలను వెల్లడించారు.

} సాలికట్ల బ్రహ్మోత్సవాల నిర్వహణ గురించి పలు అంశాలను వివరించారు. - మిగతా 2 లో

} 8 రోజుల్లో 5.76 లక్షల మంది భక్తులకు శ్రీవారి దర్శనం చేసుకోగా.. రూ 28.94 కోట్లు హుండీ కానుకలు వచ్చినట్లు చెప్పుకొచ్చారు. గరుడసేవ రోజున

## రేవంత్ రెడ్డికి కవిత నెల రోజుల డెడ్‌లైన్

ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రిలో ఉన్న స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ లో జరిగిన ఏసీ పేలుడు దుర్ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.
ఈ ప్రమాదంలో ఐదుగురు పసికందులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలు, అధికారుల నిర్లక్ష్యమే ఈ ప్రాణనష్టానికి ప్రధాన కారణమని ఆమె మండిపడ్డారు. - మిగతా 2 లో

## ఏపీలో డీఎస్సీ అక్రమాలపై సీబీఐ
## విచారణకు ఆదేశాలివ్వాలని గవర్నర్‌కు వైసీపీ ఫిర్యాదు


2 లో..

ఏపీలో జరిగిన డీఎస్సీ-2025 ఉద్యోగ నియమకాల్లో జరిగిన అక్రమాలపై ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ను వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడకలిసి ఫిర్యాదు చేశారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐచే విచారణ జరిపించాలని కోరారు. అదేశిదంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యాలయం వద్ద వైసీపీ నాయకులపై దాడి గురించి కూడా ఫిర్యాదు చేశారుఅంతకు ముందు గ్రేటర్ విశాఖపట్నం నాయకులతో తాడేపల్లిలోని పార్టీకార్యాలయంలో సమావేశమయ్యారు. చంద్రబాబు ప్రభుత్వం అన్ని వర్గాలకు చేస్తున్న మోసాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. వైసీపీ హయాంలో ప్రజలకు జరిగిన మేలును గుర్తు చేయాలని సూచించారు. విశాఖ తాగునీటి సమస్యను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అదేవిధంగా విశాఖలో తన కుటుంబ సభ్యులకు అప్పనంగా అప్పగిస్తున్న ప్రభుత్వ భూములపై అలుపెరగని పోరాటం చేయాలని హితబోధ చేశారు.కూటమి పాలనలో జరుగుతున్న అవినీతి ఏ స్థాయికి వెళ్లిందో చెప్పడానికి డీఎస్సీ వ్యవహారమే ఒక నిదర్శనమని పేర్కొన్నారు. అన్యాయానికి పాల్పడుతున్న పోలీసుల వివరాలను డిజిటల్ డైరీలో నమోదు చేయాలని, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ డైరీని ఓపెన్ చేస్తామని అన్నారు. టోపీపై ఉండే సింహాలకు మాత్రమే తలవంచాలని, చంద్రబాబుకు కాదని పోలీసులకు సూచించారు.

## ఉపాధ్యాయులపై దాడి చేసిన వారితో జగన్.. మీరెవరి వైపు లోకేశ్



« తాను టీచర్ల వైపు, జగన్ రౌడీల వైపు అని వ్యాఖ్య

« వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి,

« రౌడీషీటర్లకు మధ్య సంబంధాలు ఉన్నాయంటూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు

« సోమవారం విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై దాడికి

« టీచర్లపై దాడి చేసిన వారు జగన్‌తో ఉన్నారన్న లోకేశ్

« నిందితుల ఫొటోలను సోషల్ మీడియాలో విడుదల చేసిన మంత్రి.

« పలువురు రౌడీషీటర్ల పేర్లు బహిర్గతం

« పాల్పడిన పలువురు రౌడీషీటర్లు జగన్‌తో కలిసి ఉన్న

« ఫొటోలను ఆయన బుధవారం రాత్రి తన 'ఎక్స్' ఖాతాలో విడుదల చేశారు. - మిగతా 2 లో

« వైసీపీ నిర్వహించిన ఆందోళన సందర్భంగా - మిగతా

## జగన్ ఇలాకాలో
## చంద్రబాబు మాస్టర్ ప్లాన్.. వారికి ఇళ్ళ పట్టాలు!


2 లో..

V ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం జగన్ ఇలాకా పైన ఫోకస్ చేస్తుంది.పులివెందులలో ప్రజల సమస్యలను పరిష్కరించటంపైన దృష్టి సారిస్తోంది.

V పులివెందుల పట్టణంలో ఎన్నో ఏళ్లుగా పేదలు తమ ఇళ్లపై యాజమాన్య హక్కులు లేకుండా బాధపడుతున్న వారికి శుభవార్త చెప్పేందుకు సిద్ధం అయ్యింది. డీకేటీ భూములు, ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్నా పట్టా లేకపోవడంతో చాలా కాలంగా చాలామంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

V ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వారి కలను నెరవేర్చే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది.

V ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ నెల 30న పులివెందుల నియోజకవర్గంలో పర్యటించనున్నారు.

V ఆ సందర్భంగా ఈ కాలనీలకు సంబంధించిన లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలు అందించాలని అధికారులు యుద్ధప్రాతిపదికన పని చేస్తున్నారు.

V టీడీపీ నేత బీటెక్ రవి ఆధ్వర్యంలో స్థానిక అధికారులు ఈ పట్టాల పంపిణీ విషయంలో సమావేశమయ్యారు. డీకేటీ ప్రాంతాల్లో నివసిస్తున్న వారి వివరాలు సేకరించేందుకు పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

## ఐరాస వేదికగా భారత్ కు ట్రంప్
## గుడ్ న్యూస్-యూరప్ రూట్ తో ఇరాన్ కు చెక్..!



V పశ్చిమాసియాలో ఈ ఏడాది చోటు చేసుకున్న ఘర్షణలు ప్రపంచ చమురు సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతున్న వేళ..

V హార్ముజ్ జలసంధికి ప్రత్యామ్నాయ మార్గాల కోసం అన్వేషణ సాగుతోంది. ఇదే క్రమంలో తెరపైకి వచ్చిన ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఆర్థిక కారిడార్ కు ఇవాళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ప్రకటించారు.

V పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ఇరాన్ నుంచి ఇంధన మౌలిక సదుపాయాల్ని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఉపయోగపడుతుందని భావిస్తున్న ఈ భారత్-యూరప్ కారిడార్ పై ఐరాస వేదికగా ట్రంప్ ఆమోదముద్ర వేశారఇరాన్ చేతికి బాబ్ ఎల్-మాండెబ్?

## దసరా రద్దీ వేళ ఏపీ మీదుగా
## రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు - రూట్లు, షెడ్యూల్..!!




1 దసరా రద్దీకి అనుగుణంగా రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడపనుంది. ఈ మేరకు రూట్లను ఖరారు చేసింది. - మిగతా 2 లో

1 దసరా వేళ తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రయాణాలు కొనసాగుతాయి. ప్రధాన మార్గాల్లో రైళ్లల్లో రద్దీ పెరగనుంది. ఇప్పటికే పలు రైళ్లల్లో వెయిటింగ్ లిస్టు కొనసాగుతోంది.

1 దీంతో, ప్రయాణీకుల సౌకర్యార్ధం రైల్వే శాఖ ఈ ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఈ రైళ్లు నడిచే మార్గాలతో పాటుగా

## ఏపీ ప్రజలకు అవసరమైన వార్త.. జనవరి నుండి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని!



28 జిల్లాల్లో ప్రతి జిల్లాకు ఒక సీనియర్ వైద్యులు లేదా అధికారిని సమన్వయకర్తగా నియమించామని చెప్పారు. శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్ణీత వ్యవధిలో నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించామని చెప్పారు. ఇందుకు తగ్గట్టుగానే 104 వాహనాల్ని ఆరోగ్య రథాలు కూడా సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్య రథాల్లో రక్తంలో చక్కెర, రక్తపోటుతో పాటు కాలేయం, మూత్రపిండాల పనితీరు, రక్తంలోని కొవ్వు పదార్థాలు, రక్తంలోని వివిధ అంశాలు, శరీరంలోని లవణాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారు. మొత్తం 41 రకాల ప్రయోగశాల పరీక్షలను ఉచితంగా అందించనున్నారు. సంజీవని అమలు కోసం మంత్రి సత్యకుమార్ యాదవ్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ జిల్లాల అధికారులు, బోధానాసుపత్రుల సూపరింటెండెంట్లు, వివిధ హోదాలో ఉన్న అధికారులతో వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి జి.వీరపాండియన్, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ చక్రధర్ బాబు లతో హైబ్రిడ్ సమావేశాన్ని నిర్వహించారు.సంజీవని అమలుకు సంబంధించి తీసుకుంటున్న చర్యలపై కార్యదర్శి వీరపాండియన్ , కమీషనర్ చక్రధర్‌బాబు మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు నివేదించారు. జగన్ ఇలాకాలో చంద్రబాబు మాస్టర్ ప్లాన్.. వారికి ఇళ్ళ పట్టాలు! ఇదే సమయంలో 104 వాహనాలను సంజీవని ద్వారా జరిగే పరీక్షలకు అనుకూలంగా సిద్ధం చేయడంపై వారి మధ్య చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన విధంగా జనవరి 1 నుంచి సంజీవని ప్రాజెక్టు అమలును పూర్తి స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించేందుకు వీలుగా పకడ్బందిగా కార్యాచరణ చేపడుతున్నట్టు స్పష్టం చేశారు.

## రేవంత్ రెడ్డికి కవిత నెల రోజుల డెడ్‌లైన్



ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రిలో ఉన్న స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ లో జరిగిన ఏసీ పేలుడు దుర్ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో ఐదుగురు పసికందులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలు, అధికారుల నిర్లక్ష్యమే ఈ ప్రాణనష్టానికి ప్రధాన కారణమని ఆమె మండిపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆదిలాబాద్‌లోని సురక్ష చిల్డ్రన్ ఆసుపత్రికి వెళ్లిన ఆమె, అక్కడ చికిత్స పొందుతున్న బాధితులను, వారి తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ముఖ్యమంత్రి తీరుపై మండిపాటు: నెల రోజుల గడువు ప్రకటనఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను తాను దత్తత తీసుకున్నానని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... గిరిజన, మైనార్టీ వర్గాలకు చెందిన ఐదుగురు పసిపిల్లలు మరణిస్తే కనీసం వచ్చి పరామర్శించడానికి కూడా సమయం కేటాయించకపోవడం అన్యాయమని కవిత విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా ఎండగట్టిన ఆమె, ప్రభుత్వానికి సరిగ్గా నెల రోజుల గడువు విధిస్తున్నట్లు ప్రకటించారు. ప్రధాన డిమాండ్లు మరియు భవిష్యత్ కార్యాచరణనిర్ణీత గడువులోగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. ఆమె లేవనెత్తిన ప్రధాన డిమాండ్లు ఇవే:ప్రభుత్వ ఆసుపత్రుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి.మారుమూల గిరిజన గూడేలకు నాణ్యమైన రహదారి సదుపాయాలు కల్పించాలి.కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల వివరాలను బహిర్గతం చేయాలి.ఒకవేళ ఆసుపత్రులకు తగిన నిధులు కేటాయించకపోతే, స్థానిక ఆదివాసీలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున 'ఘెరావ్' ఆందోళన చేపడతామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.వైద్యారోగ్య రంగంలో తీవ్ర నిర్లక్ష్యం: గణాంకాలతో విమర్శలువైద్య రంగాన్ని ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని కవిత దుయ్యబట్టారు. రిమ్స్ ఆసుపత్రిలో ఏకంగా 150 ఏసీలు ఉన్నప్పటికీ, వాటిని సరిచేయడానికి కనీసం ఒక్క మెకానిక్ కూడా అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోందన్నారు. అలాగే, ఆరోగ్యశ్రీ కింద వైద్య శాఖకు చెల్లించాల్సిన సుమారు రూ. 500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల వైద్యసేవలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆమె ఆరోపించారు.

## ఉపాధ్యాయులపై దాడి చేసిన వారితో జగన్.. మీరెవరి వైపు: లోకేశ్



వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, రౌడీషీటర్లకు మధ్య సంబంధాలు ఉన్నాయంటూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన పలువురు రౌడీషీటర్లు జగన్‌తో కలిసి ఉన్న ఫొటోలను ఆయన బుధవారం రాత్రి తన 'ఎక్స్' ఖాతాలో విడుదల చేశారు. వైసీపీ నిర్వహించిన ఆందోళన సందర్భంగా చోటుచేసుకున్న హింసకు సంబంధించిన వీడియోలను కూడా ఆయన ఈ సందర్భంగా పంచుకున్నారు.పణుగంటి చైతన్య, ఎస్. సందీప్, ఆవుటు శ్రీనివాసరెడ్డి, బంకా అరుణ్ సహా పలువురి పేర్లను లోకేశ్ ప్రస్తావించారు. దాడికి పాల్పడిన వారు జగన్‌తో కలిసి ఉన్న చిత్రాలను ఆయన సాక్ష్యాలుగా పోస్ట్ చేశారు. జగన్ రౌడీషీటర్ల పక్షాన నిలవగా, తాను మాత్రం ఉపాధ్యాయులు, క్రీడాకారుల పక్షాన నిలబడ్డానని లోకేశ్ స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల వైపు ఉండాలో, రౌడీల వైపు ఉండాలో ప్రజలే తేల్చుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## వర్ష బీభత్సం, ఈ జిల్లాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ - సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు..!!



ఏపీలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. శ్రీకాకుళంతో పాటుగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో తీవ్రత ఎక్కువగా ఉంది. శ్రీకాకుళం జిల్లా వణికి పోతుంది. భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రతమతమైంది. ఇప్పటికే ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ పలు కీలక సూచనలు చేసింది. కాగా.. ఇదే సమయంలో అతి భారీ వర్షాల పైన అలర్ట్స్ జారీ అయ్యాయి. దీంతో.. సీఎం చంద్రబాబు అధికార యంత్రాంగానికి కీలక సూచనలు చేసారు. ఏపీలో వాయుగుండం ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అనకాపల్లి, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, కాకినాడ జిల్లాలకు ఫ్లడ్ అలర్ట్ జారీ అయింది. ఈ 7 జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశముందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు తగ్గే వరకు జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలకు నీరు, ఆహారం, వైద్యం, విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలని.. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను ఒడ్డుకు రప్పించాలని చంద్రబాబు నిర్దేశించారు.కొత్త సదుపాయాలు ప్రారంభం, అలిపిరి కేంద్రంగా ఇక - ఛైర్మన్ బీఆర్ నాయుడు..!! జిల్లా యంత్రాంగానికి తాజా అలర్ట్స్ గడిచిన 24 గంటల్లో 80 ప్రాంతాల్లో 100మిమీకు పైగా వర్షపాతం రికార్డు అయింది. ఆకస్మిక వరదలు పట్ల లోతట్టు ప్రాంత అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ శాఖ సూచన చేసింది. క్షేత్రస్థాయిలో అధికారులు హైఅలెర్ట్ గా ఉండాలని పేర్కొంది. విశాఖ రూరల్ తులసీనగర్ లో 236మిమీ, మధురవాడలో 218మిమీ, ఎండాడలో 210మిమీ వర్షపాతం నమోదు అయింది. సీతమ్మధారలో 205మిమీ, కాపులుప్పాడలో 202మిమీ, మహరాణిపేటలో 199మిమీ అత్యధిక వర్షపాతం రికార్ అయినట్లు వెల్లడించారు. విజయనగరం జిల్లా కొత్తవలసలో 188మిమీ, విశాఖ పెందుర్తిలో 179మిమీ, బుచ్చిరాజుపాలెం 171మిమీ, పెదగంట్యాడలో 165మిమీ, కొత్తపాలెంలో 163మిమీ వర్షపాతం నమోదు అయింది. కాకినాడ జిల్లా వేలంగిలో 142మిమీ, జగ్గంపేటలో 140మిమీ వర్షపాతం నమోదు అయినట్లు చెప్పారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని.. అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## కొత్త సదుపాయాలు ప్రారంభం, అలిపిరి కేంద్రంగా ఇక - ఛైర్మన్ బీఆర్ నాయుడు..!!



తిరుమలలో భక్తులకు అందుతున్న సదుపాయాల పైన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కీలక అంశాలను వెల్లడించారు. సాలికట్ల బ్రహ్మోత్సవాల నిర్వహణ గురించి పలు అంశాలను వివరించారు. 8 రోజుల్లో 5.76 లక్షల మంది భక్తులకు శ్రీవారి దర్శనం చేసుకోగా.. రూ 28.94 కోట్లు హుండీ కానుకలు వచ్చినట్లు చెప్పుకొచ్చారు. గరుడసేవ రోజున భక్తులందరికీ దర్శనం కల్పించామని.. కొత్త సదుపాయాలు అందుబాటులోకి తేవటంతో పాటుగా భవిష్యత్ ప్రణాళికలు ఖరారు చేసినట్లు వెల్లడించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను సమిష్టి కృషితో విజయవంతంగా నిర్వహించామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. సెప్టెంబరు 15 నుంచి 22వ తేదీ వరకు ఎనిమిది రోజుల పాటు జరిగిన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ప్రపంచం నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులకు వాహనసేవలతో పాటు శ్రీవారి మూలమూర్తి దర్శనం కల్పించినట్లు తెలిపారు. ఎనిమిది రోజుల బ్రహ్మోత్సవాల్లో మొత్తం 5.76 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆర్టీసీ ద్వారా తిరుపతి నుంచి తిరుమలకు 13,671 ట్రిప్పుల్లో 3,92,106 మంది, తిరుమల నుంచి తిరుపతికి 13,584 ట్రిప్పుల్లో 4,97,195 మంది భక్తులు ప్రయాణించారు. శ్రీవారి బ్రహ్మోత్సవా ల్లో అత్యంత ముఖ్యమైన గరుడసేవ రోజున తిరుమలకు విచ్చేసిన భక్తులందరికీ దర్శనం కల్పించామని ఛైర్మన్ తెలిపారు. శ్రీ వేంకటేశ్వర మ్యూజియం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో హీలింగ్ అండ్ డివోషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, దుర్లభ్ దర్శన్ వీఆర్ అనుభవం, ఎలక్ట్రిక్ బస్సులు, నందకం యాప్, భక్తుల కోసం గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాలను ప్రారంభించినట్లు తెలిపారు. ాశ్రీంశీ =ఖుఒ ఏపీలో ఫ్లాష్ ఫ్లడ్స్, అతి భారీ వర్షాలు - సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు..!! భక్తుల కోసం కొత్తగా అలాగే మాస్టర్ ప్లాన్‌లో భాగంగా రూ.90 కోట్లతో తిరుచానూరు ఆలయానికి ఉన్న రోడ్లను అనుసంధానం చేసేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. అలిపిరి సమీపంలో శ్రీవారి భక్తుల సౌకర్యార్థం 50 ఎకరాల్లో అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తు న్నట్లు తెలిపారు. తిరుమల, తిరుపతి ప్రాంతాల్లో పచ్చదనాన్ని మరింత పెంపొందించేందుకు వృక్ష గోవిందం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. శ్రీవారి సేవ, శ్రీవారి వైద్యసేవలను మరిం త బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. టీటీడీ ఉద్యోగుల హౌసింగ్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు రూ.230 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో లక్షలాది మంది భక్తులకు సేవలందించేందుకు 4,000 మంది శ్రీవారి సేవకులు విశేష సేవలు అందించారు. భక్తుల ఆరోగ్య భద్రత కోసం 50 మంది వైద్యులు, 150 మంది పారామెడికల్ సిబ్బంది, 16 అంబులెన్సులు అందుబాటులో ఉంచి మెరుగైన వైద్య సేవలు అందించారు. తిరుమల, తిరుపతి ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

## జగన్ ఇలాకాలో చంద్రబాబు మాస్టర్ ప్లాన్.. వారికి ఇళ్ళ పట్టాలు!



ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం జగన్ ఇలాకా పైన ఫోకస్ చేస్తుంది.పులివెందులలో ప్రజల సమస్యలను పరిష్కరించటంపైన దృష్టి సారిస్తోంది. పులివెందుల పట్టణంలో ఎన్నో ఏళ్లుగా పేదలు తమ ఇళ్లపై యాజమాన్య హక్కులు లేకుండా బాధపడుతున్న వారికి శుభవార్త చెప్పేందుకు సిద్ధం అయ్యింది. డీకేటీ భూములు, ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్నా పట్టా లేకపోవడంతో చాలా కాలంగా చాలామంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జయమ్మ కాలనీ, రాజారెడ్డి కాలనీల్లో ఉన్నవారితో కలిపి సుమారు నాలుగు వేల కుటుంబాలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వారి కలను నెరవేర్చే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ నెల 30న పులివెందుల నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఆ సందర్భంగా ఈ కాలనీలకు సంబంధించిన లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలు అందించాలని అధికారులు యుద్ధప్రాతిపదికన పని చేస్తున్నారు. టీడీపీ నేత బీటెక్ రవి ఆధ్వర్యంలో స్థానిక అధికారులు ఈ పట్టాల పంపిణీ విషయంలో సమావేశమయ్యారు. డీకేటీ ప్రాంతాల్లో నివసిస్తున్న వారి వివరాలు సేకరించేందుకు పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇళ్ళు ఉన్నా డాక్యుమెంట్స్ లో పేరు లేని వారికి కూడా అవకాశం కల్పించనున్నారు. నీటి పన్ను రసీదులు, కరెంట్ బిల్లులు వంటి ఆధారాలు ఉంటే వాటి ఆధారంగా అర్హులకు పట్టాలు జారీ చేయనున్నారు. ఇలా శాశ్వత యాజమాన్య హక్కు వస్తే కుటుంబాలకు చాలా మేలు జరుగుతుంది. బ్యాంకుల నుంచి వ్యాపార రుణాలు, వ్యక్తిగత రుణాలు సులభంగా తీసుకోవచ్చు. పిల్లల ఉన్నత చదువుల కోసం విద్యా రుణాలు కూడా పొందే వీలు కలుగుతుంది.ఇది ఆ నాలుగు వేల కుటుంబాలకు కాస్త భరోసా ఇస్తుంది. ాశ్రీంశీ =ఖుఒ విద్యార్థులకు శుభవార్త.. మీ చదువులకు రూ.2లక్షల వరకు స్కాలర్‌షిప్ ఇవ్వనున్న రిలయన్స్ ఫౌండేషన్! ఈ క్రమంలో వీరికి సెప్టెంబర్ 30 నాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి హక్కు పత్రాలు అందించాలని అధికార యంత్రాంగం వేగంగా కదులుతోంది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న పేదలకు ఇది పెద్ద ఊరట అని చెప్పవచ్చు. పేదలకు తమ ఇంటి మీద పూర్తి హక్కు వస్తే వారికి అన్ని విధాలా లబ్ది జరుగుతుంది.

## ఐరాస వేదికగా భారత్ కు ట్రంప్ గుడ్ న్యూస్-యూరప్ రూట్ తో ఇరాన్ కు చెక్..!





పశ్చిమాసియాలో ఈ ఏడాది చోటు చేసుకున్న ఘర్షణలు ప్రపంచ చమురు సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతున్న వేళ.. హార్ముజ్ జలసంధికి ప్రత్యామ్నాయ మార్గాల కోసం అన్వేషణ సాగుతోంది. ఇదే క్రమంలో తెరపైకి వచ్చిన ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఆర్థిక కారిడార్ కు ఇవాళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ప్రకటించారు. పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ఇరాన్ నుంచి ఇంధన మౌలిక సదుపాయాల్ని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఉపయోగపడుతుందని భావిస్తున్న ఈ భారత్-యూరప్ కారిడార్ పై ఐరాస వేదికగా ట్రంప్ ఆమోదముద్ర వేశారఇరాన్ చేతికి బాబ్ ఎల్-మాండెబ్? ట్రంప్ తో పాటు భారత్ కూ ఇక కష్టాలే..! గల్ఫ్ చమురు సరఫరాదారులను, భారతీయ శుద్ధి కర్మాగారాలను, ఉపఖండంతో పాటు యూరప్ లోని వినియోగదారులను కలిపేలా ఈ ఐమెక్ కారిడార్ ను ప్లాన్ చేశారు. ఐమెక్ భారత్ లోని ముంద్రా పోర్ట్ ను సముద్ర మార్గాల ద్వారా యూఏఈలోని ఫుజైరా పోర్ట్ కు కలుపుతుంది. అక్కడి నుంచి పైప్‌లైన్ ద్వారా సోలార్ పవర్ తో నడిచే రైలు నెట్‌వర్క్ ద్వారా సౌదీ అరేబియా, జోర్డాన్, ఇజ్రాయెల్‌లకు, అక్కడి నుండి హైఫా పోర్ట్ నుండి ఓడల ద్వారా ఐరోపాకు అనుసంధానిస్తుంది. ఈ కారిడార్ హార్ముజ్ జలసంధితో పాటు సూయజ్ కాలువ-ఎర్ర సముద్రాలను బైపాస్ చేయనుంది. దీంతో పశ్చిమాసియా ఘర్షణల ప్రభావం దీనిపై ఉండదు హౌతీల దెబ్బకు దిక్కుతోచని సౌదీ ..! సీక్రెట్ గా శత్రుదేశం ఇజ్రాయెల్ వద్దకు.! అయితే ఐమెక్ వాస్తవరూపం దాల్చడానికి సౌదీ అరేబియా అబ్రహం ఒప్పందాలలో చేరడమే కీలకం. దీనికి ప్రతిగా అధ్యక్షుడు ట్రంప్ రియాద్‌కు పౌర అణు ఒప్పందాన్ని ప్రతిపాదించి, ఆ దేశానికి 24 బిలియన్ డాలర్ల విలువైన ఎఫ్ 35 యుద్ధ విమానాలను అమ్ముతామని ప్రతిపాదించారు. మరోవైపు సౌదీ అరేబియా.. టర్కీ, పాకిస్తాన్‌లతో రక్షణ ఒప్పందం చేసుకోవడంతో ఐమెక్ ప్లాన్ కు సవాళ్లు తప్పడం లేదు. టర్కీ, పాకిస్తాన్ రెండూ ఇజ్రాయెల్‌ను వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ ప్రభుత్వం పైకి మౌనంగా ఉన్నా.. టర్కీ, పాక్, సౌదీ మక్కా రక్షణ ఒప్పందంపై ఆందోళన చెందుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో సౌదీని ఒప్పించి ఐమెక్ కు సహకరించడం ట్రంప్ చేతుల్లోనే ఉంది.

## దసరా రద్దీ వేళ ఏపీ మీదుగా రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు - రూట్లు, షెడ్యూల్..!!




దసరా రద్దీకి అనుగుణంగా రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడపనుంది. ఈ మేరకు రూట్లను ఖరారు చేసింది. దసరా వేళ తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రయాణాలు కొనసాగుతాయి. ప్రధాన మార్గాల్లో రైళ్లలో రద్దీ పెరగనుంది. ఇప్పటికే పలు రైళ్లలో వెయిటింగ్ లిస్టు కొనసాగుతోంది. దీంతో, ప్రయాణీకుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఈ ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఈ రైళ్లు నడిచే మార్గాలతో పాటుగా టైమింగ్స్ ను అధికారులు వెల్లడించారు. దసరా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని చర్లపల్లి-నర్సాపూర్ మార్గంలో 18 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. అక్టోబరు 4నుంచి నవంబరు 29 వరకు ప్రతీ ఆదివారం రాత్రి 10 గంటలకు నర్సాపూర్ నుంచి 07062 ప్రత్యేక రైలు, అక్టోబరు 5నుంచి నవంబరు 30వరకు ప్రతీ సోమవారం రాత్రి 7.30 గంటలకు చర్లపల్లి నుంచి 07063 ప్రత్యేక రైలు బయల్దేరుతాయని అధికారులు వెల్లడించారు. ఈ రైళ్లకు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం, పాలకొల్లు స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం కల్పించారు. నరసాపూర్ - చర్లపల్లి-నరసాపూర్ నడుమ మట్నత్తం 18 సర్వీసులు నడపాలని నిర్ణయించారు. ాశ్రీంశీ =ఖుఒ నర్సాపురం-అరుణాచలం మధ్య మరో కొత్త ఎక్స్ ప్రెస్ రైలు : రూట్..టైమింగ్స్..!! ప్రత్యేక రైళ్లు - షెడ్యూల్ ట్రైన్ నెంబర్ 07062 నరసాపురం - చర్లపల్లి ఆదివారం రాత్రి 10 గంటలకు బయల్దేరుతుంది. సోమవారం ఉదయం 8.30గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. 04.10.2026 నుండి 29.11.2026 వరకు 9 సర్వీసులు నడుస్తాయి. ట్రైన్ నెంబర్ 07063 చర్లపల్లి - నర్సాపూర్ సోమవారం రాత్రి 7.50 బయల్దేరి మంగళవారం ఉదయం 7.00 గంటలకు నరసాపురం చేరుకుంటుంది. 05.10.2026 నుండి 30.11.2026 వరకు 9 సర్వీసులు ఉంటాయి. అదే విధంగా నెంబర్ 06021 పోదనూర్ - బరౌని ఆదివారం ఉదయం 06.15లకు బయల్దేరి మంగళవారం మధ్యాహ్నం 01.30 గంటలకు బరౌని చేరుకుంటుంది. 04.10.2026 నుండి 01.11.2026 వరకు 5 సర్వీసులు నడుస్తాయి. రైలు నెంబర్ 06022 బరౌని - పోదనూర్ బుధవారం ఉదయం 10.30 బయల్దేరి శుక్రవారం సాయంత్రం 06.30కి చేరుకుంటుంది. 07.10.2026 నుండి 04.11.2026 వరకు 5 సర్వీసులు నడవనున్నాయి.

## ఏపీ సర్కార్ బంపర్ ఆఫర్..! సోషల్ ఇన్ ఫ్లూయన్సర్లకు నెలకు లక్షన్నర, ఐడీ కార్డు..!



ఏపీలో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల ఎంప్యానెల్‌మెంట్ పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్ల ఎంప్యానెల్‌మెంట్ కోసం రూపొందించిన పాలసీకి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఎంప్యానెల్‌మెంట్ ప్రక్రియను సులభంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు త్వరలో ప్రత్యేక యాప్‌ను ప్రారంభించనున్నారు. ఇన్ఫ్లుయెన్సర్లు యాప్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. దరఖాస్తులను పరిశీలించి, వివరాలను వెరిఫై చేసిన అనంతరం అర్హత కలిగిన వారికి ×ణ కార్డులను జారీ చేయనున్నారు. ాశ్రీంశీ =ఖుఒ ఏపీలో 4 కొత్త పోలీసు కమిషనరేట్లు- అమరావతి రైతుల కౌలు సవరణ-కేబినెట్ కీలక నిర్ణయాలు..! అలాగే, ఇన్ఫ్లుయెన్సర్ల కేటగిరీ, రీచ్, పనితీరు తదితర ప్రమాణాల ఆధారంగా వివిధ కేటగిరీలను రూపొందించి, ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో ఇన్ఫ్లుయెన్సర్లను భాగస్వామ్యం చేసే విధానానికి కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ విధానం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల ద్వారా ప్రజలకు మరింత విస్తృతంగా, సమర్థవంతంగా చేరవేయనున్నారు. జగన్ ను కలిసిన బొత్స అనూష..! మజ్జి శ్రీనుకు కౌంటర్ స్ట్రాటజీ ఖరారు..! తాజా విధానం ప్రకారం రాష్ట్రంలో విశ్వసనీయమైన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్‌ను గుర్తించి ధ్రువీకరించే విధానం అమలు చేయనున్నారు. ప్రభుత్వ సమాచార ప్రచారానికి నిబంధనలతో కూడిన ఇన్ఫ్లుయెన్సర్ పాలసీ రూపకల్పన జరగనుంది. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ పై వీడియోలు, పోస్టులకు వ్యూస్, ఫాలోవర్ల సంఖ్య ఆధారంగా ఇన్ఫ్లుయెన్సర్స్‌కు కేటగిరీల విభజన జరగనుంది. వీటి ఆధారంగానే వారికి నెలవారీ చెల్లింపులు చేయబోతున్నారు.

# అశ్వాపురం ఎస్సీ కాలనీలో వినాయకుడిని దర్శించుకున్న దోసపాటి

అనంతరం లక్కీ డ్రా లో విజేతలకు బహుమతి ప్రధానం.

వినాయక ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘన సన్మానం.

**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ- నియోజకవర్గ ప్రతినిధి-వల్లెపోగు రాము) అశ్వాపురం సెప్టెంబర్ 24:-** అశ్వాపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నందు 20వ వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎస్ కే టి గ్రూప్ ఆఫ్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు. అనంతరం వినాయక చవితి ఉత్సవ కమిటీ నిర్వహించిన లక్కీ డ్రా లో పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఇందులో భాగంగా కమిటీ వారు దోసపాటి పిచ్చేశ్వరరావు గారిని ఘనంగా సత్కరించారు. ప్రతి సంవత్సరం తన వంతు బాధ్యతగా ఎస్సీ కాలనీలోని గణనాథుడికి తమ వంతు ఆర్థిక సాయం చేస్తూ, ఈసారి కమిటీ వారికి 9 చీరలు బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆ గణనాథుడి కృపాకటాక్షంతో ప్రతి ఒక్కరి జీవితాలలో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడి పంటలతో, ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో... గద్దల రామకృష్ణ, చుంచు రామ్మూర్తి, ఇసంపల్లి కృష్ణ, మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, గురుకృష్ణ, శెట్టిపల్లి భాస్కర్, ప్రవీణ్, మురికిపూడి అశోక్, మడిపల్లి రమేష్, ప్రవీణ్, అరసవల్లి పవన్, మిర్యాల బాలకృష్ణ, ఏంపల్లి వెంకన్న, మురికిపూడి రాజేష్, వల్లపోగి సాంబ, గ్రామ పెద్దలు ముఖ్యంగా యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తరువాత అశ్వాపురం పురవీధుల్లో గణనాథుడి శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగుతుందని వినాయక చవితి ఉత్సవ కమిటీ వారు తెలియజేశారు.





# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు - ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

వరద ప్రవాహాలు, చెరువులు, వాగులు, కుంటలకు దూరంగా ఉండండి..

చల్లా రాజేష్ కళ్యాణపురం ఉప సర్పంచ్..




**భద్రాద్రి కొత్తగూడెం, పోరు తెలంగాణ- పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అశ్వాపురం సెప్టెంబర్ 24:-** రాష్ట్రంలో కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో కళ్యాణపురం మరియు మిట్టగూడెం గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను. అత్యవసర పరిస్థితులు తప్ప ఇంటి నుండి బయటకు రావద్దు. చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు, వరద ప్రవాహ ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లవద్దు. రైతు సోదరులు పొలాల వద్ద విద్యుత్ తీగలు, నీటి ప్రవాహాలు మరియు ప్రమాదకర ప్రాంతాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అలాగె విద్యార్థులు కూడా వర్షాల సమయంలో బయట సంచరించకుండా తల్లిదండ్రుల సూచనలు పాటించాలని తెలియజేసిన..చల్లా రాజేష్ ఏస్సి సెల్ మండల అధ్యక్షుడు(కళ్యాణపురం ఉపసర్పంచ్).

# ఖమ్మంలో ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలు

ఆసిఫాబాద్‌లో పోస్టర్ల విడుదల




**పోరు తెలంగాణ సెప్టెంబర్ 24: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం జనకపూర్‌లో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ నాలుగో మహాసభల పోస్టర్లను గురువారం విడుదల చేశారు. ఈ మహాసభలు ఖమ్మంలో ఈనెల 28, 29, 30 తేదీల్లో జరగనున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాటాలు రూపొందించుకునేందుకు ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఏఐకేఎంఎస్ జిల్లా కన్వీనర్ రత్నం పోషన్న వివరించారు. మహాసభలను విజయవంతం చేసేందుకు చెన్నూరు ప్రాంత రైతులు అధిక సంఖ్యలో ఖమ్మంకు తరలిరావాలని కోరారు. పంట ఉత్పత్తి వ్యయంపై 50 శాతం కలిపి కనీస మద్దతు ధర ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాలని, రుణమాఫీ, పంటల బీమా, ప్రకృతి వైపరీత్య నష్టపరిహారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, అంత్యోదయ కింద 35 కిలోల బియ్యం విధానాన్ని కొనసాగించాలని కోరారు. విద్యుత్ సవరణ బిల్లు-2025పై ఆందోళన వ్యక్తం చేస్తూ, స్మార్ట్ మీటర్లు, ముందస్తు చార్జీలు రైతులపై భారం మోపకుండా చూడాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలని, విద్యుత్ రంగ ప్రైవేటీకరణను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, పేదలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

కలెక్టర్ హరిత....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 24: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో గురువారం వి బి జి రామ్ జి పథకంపై అవగాహన కార్యక్రమం జరిగింది. వికసిత్ గ్రామపంచాయతీ కింద గ్రామాల అభివృద్ధికి గ్రామసభల ద్వారా అవసరమైన పనులు గుర్తించి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. వి బి జి రామ్ జి పథకం కింద 370 రకాల పనులు చేపట్టేందుకు అవకాశం ఉంది. అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అదనపు గదులు, వి.ఓ. భవనాలు, పాఠశాలల్లో మూత్రశాలలు, ప్రహరీలు, మురుగు కాలువలు, జలసిరి పథకం కింద నీటి కుంటలు, ఊట కుంటలు, పంట కుంటల నిర్మాణం వంటివి ఇందులో ఉన్నాయి. గ్రామాల అభివృద్ధి ప్రణాళికలో సర్పంచుల భాగస్వామ్యం కీలకమని, మంజూరైన పనులను త్వరగా పూర్తి చేయించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పనులు చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామాల పారిశుధ్యం, మరుగుదొడ్ల వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

తహసీల్దార్ సూర్యప్రకాష్



**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి-వల్లెపోగు రాము) అశ్వాపురం సెప్టెంబర్ 24:-** అశ్వాపురం: మండలంలో ఈరోజు, రేపు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సూర్యప్రకాష్ సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, అనవసర ప్రయాణాలు చేయవద్దని కోరారు. "ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల సమయంలో ప్రజలు ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలి. చెట్లు, విద్యుత్ స్తంభాలు, తీగలు, బలహీనమైన నిర్మాణాలు, బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలి." గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని తహసీల్దార్ ఆదేశించారు.

# నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

కలెక్టర్ హరిత....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 24: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గోడవెల్లి వద్ద గురువారం జిల్లా కలెక్టర్ కె.హరిత వినాయక నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు. నిమజ్జన ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. వర్షాల వల్ల వినాయకులను తీసుకెళ్లే మార్గం బురదమయంగా మారిందని, రహదారిపై గుంతలను వెంటనే పూడ్చాలని సూచించారు. నిమజ్జన ప్రదేశంలో తగినంత వెలుతురు కోసం అవసరమైతే జనరేటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వాగులో నిమజ్జన సమయంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని, నిమజ్జన ప్రదేశం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి లోకేశ్వర్ రావు, మండల తహసిల్దార్ రియాజ్ అలీ, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మున్సిపల్ ఛైర్ పర్సన్ మెంగ్రే ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమం, సాధికారత వారోత్సవాలు నేటి నుంచి అక్టోబర్ 1 వరకు



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 24: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం--2026 సందర్భంగా ఈ నెల 24 నుంచి అక్టోబర్ 1 వరకు వయోవృద్ధుల సంక్షేమం, సాధికారత వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత ప్రకటించారు. తెలంగాణ వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ ల సాధికారత శాఖ ఆధ్వర్యంలో "సుదీర్ఘ జీవితాల కోసం వ్యవస్థలను పునరాలోచించడం" నినాదంతో ఈ కార్యక్రమాలు జరుగుతాయి. వారోత్సవాల షెడ్యూల్ ఇలా ఉంది: 25న వయోవృద్ధుల ఆరోగ్యం, శ్రేయస్సు దినోత్సవం; 26న వృద్ధాశ్రమాల సామర్థ్య నిర్మాణ కార్యక్రమం; 28న సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, వృద్ధుల దుర్వినియోగం నుంచి రక్షణపై అవగాహన; 29న తరాల మధ్య అనుబంధం, అభ్యాస దినోత్సవం; 30న చురుకైన వృద్ధాప్యం, తరాల మధ్య నడక కార్యక్రమం. అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహిస్తారు.వయోవృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రత, సామాజిక గౌరవం, సాధికారతపై ప్రజలలో అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల లక్ష్యం. వయోవృద్ధులకు అవసరమైన సహాయం, సమాచారం కోసం ఎల్డర్ లైన్ 14567 ను సంప్రదించవచ్చు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 24, 2026:** జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గృహ నిర్మాణ శాఖ పి.డి., డిఈఈలు, ఎఈలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితి, నిర్మాణ దశలను, పూర్తికి అవసరమైన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్ష ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో, జిల్లాకు 2 వేల 547 ఇందిరమ్మ ఇండ్లు చివరి దశ వరకు పూర్తి చేయవలసిన లక్ష్యం నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ఈ లక్ష్యాన్ని దసరా పండుగ లోపు తప్పనిసరిగా పూర్తి చేసేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. నిర్మాణ పనులలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, లబ్ధిదారులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబా ఆలయానికి రూ.3.5 లక్షల విలువైన రథం బహుకరణ





**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి-వల్లెపోగు రాము) బూర్గంపాడు సెప్టెంబర్ 24:-** మండలం సారపాకలోని షిరిడి పుష్కర సాయిబాబా ఆలయానికి ఇరవెండికి చెందిన తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 3.5 లక్షల విలువైన రథాన్ని బహుకరించారు. ట్రస్టు ఛైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య, ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ- విజయరేణుక దంపతులు గురువారం ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం రథాన్ని ఆలయ కమిటీ బాధ్యులకు అందజేశారు. తమ కుమారుడు తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్-నీలిమ దంపతుల సౌజన్యంతో స్వామి వారికి రథం అందించినట్లు ట్రస్టు ఛైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగమనేని భాస్కర్రావు, తీగల జీవన్రెడ్డి, ఊటుకూరి రమణమూర్తి, అక్కెర భాస్కరాచారి, కొత్తపల్లి సత్యనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదాతకు సంస్మరణ సభ మెరుగు భీష్మచారి ఆధ్వర్యంలో



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత గెల్లు లక్ష్మి సంస్మరణ సభను వారి నివాసంలో కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి జ్ఞాపికను అందజేశారు . ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు, కోడండ్లు మనుమలు మనుమరాళ్ళు లకు సదాశయ ఫౌండేషన్ ,అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ వంగ రాయమల్లు అందజేసి అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో ప్రతినిధులు క్యాతం మల్లేశం. తదితరులు పాల్గొని నేత్రదాతకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# గొర్ల కాపరి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఓదెల మాజీ జడ్పీటిసి గంట రాములు యాదవ్



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 24 మూలసాల గ్రామంలో పిడుగు పడి చనిపోయిన 25 గొర్రెలు చనిపోయిన గొర్ల కాపరి కుటుంబానికి 20,000 ఆర్థిక సాయం అందించిన ఓదెల మండల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వపరంగా గొర్ల కాపరి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు , యాదవ్ సంఘం పెద్దలు సందానవేనా రాజేందర్ ?10,000, ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మేకల మల్లేశం ?10,000,పెగడ రమేష్ ?10,000 ఇద్దరి గొర్ల కాపర్ల కుటుంబానికి చెరో ?25,000 చప్పున ఆర్థిక సాయం అందించారు ఈ కారిక్రమంలో అఖిల భారత మహా సభ జిల్లా అదక్షులు మేకల మల్లేశం , జనరల్ సెక్రటరీ సందానవేనా రాజేందర్ , ప్రధాన కార్యదర్శి పెగడ రమేష్ యాదవ్, సర్పంచ్ పోలు రాజు యాదవ్ , గోపరపల్లి సర్పంచ్ మద్దేవేని రవి యాదవ్ ,అరుకుటి ఫకీర్ యాదవ్,వేలుపుల ఐలయ్య , సదయ్య యాదవ్ ,గ్రామ ఉప సర్పంచ్ అశోక్,దాసరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# BTPS ముందు జరిగిన మహాధర్నాను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.. రేగా కాంతారావు




**భద్రాద్రి కొత్తగూడెం, (పోరు తెలంగాణ -పినపాక నియోజకవర్గం-వల్లెపోగు రాము) మణుగూరు సెప్టెంబర్ 24:-** మిత్రులారా... సింగరేణి సంస్థ నుంచి జెన్‌కోకు బొగ్గు సరఫరాను నిలిపివేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ద్వీూా గేటు ముందు నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు ఈ మహాధర్నాకు హాజరై తమ సంఘీభావాన్ని తెలిపిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, యువజనులు మరియు ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ మహాధర్నానువిజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి నాయకుడికి, ప్రతి కార్యకర్తకు, ప్రత్యక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు. రేగాకాంతారావుమాజీ బీఆర్ఎస్ జిల్లాఅధ్యక్షులు మాజీ పినపాక శాసనసభ్యులు.

## సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు

కలెక్టర్ హరిత....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 24: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ భవన సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్ కె.హరిత ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పౌరసరఫరాల శాఖ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్, విద్య, రహదారులు భవనాలు, ఖజానా, గిరిజన సంక్షేమ, పరిశ్రమలు, పర్యాటక, ఆడిట్, వైద్య ఆరోగ్య శాఖల కార్యాలయాలను తనిఖీ చేశారు.కొన్ని కార్యాలయాల్లో అనుమతి లేకుండా గైర్హాజరు, సమయపాలన పాటించని వైనాన్ని గుర్తించిన కలెక్టర్ సంబంధిత సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల పట్ల ఖచ్చితమైన సమయపాలన పాటించి ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలని సూచించారు. సమయపాలన పాటించని అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## బంగారు ఆభరణాల కోసం వృద్ధురాలిని హత్య చేసిన నిందితుడి అరెస్ట్

ఆభరణాల విక్రయంలో సహకరించిన మరో ఇద్దరు నిందితులు కూడా అరెస్ట్....

ఎస్పీ నితికా పంత్....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 24: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం బూరుగూడ గ్రామంలో వృద్ధురాలిని హత్య చేసిన కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 4 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1,500 నగదు, రక్తపు మరకలు గల బండరాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ వెల్లడించారు. బూరుగూడ గ్రామానికి చెందిన మేకర్తి మల్లక్క (80) తన ఇంట్లో ఒంటరిగా నివసించేది. ఆమెకు బంధువైన మేకర్తి ధనుంజయ్ (34, బూరుగూడ) మద్యం అలవాటు, వ్యక్తిగత అవసరాల కోసం ఆమె బంగారు ఆభరణాలను దొంగిలించాలని పథకం వేశాడు. తనను గుర్తించే అవకాశం ఉందనే భయంతో ఆగస్టు 30న రాత్రి 10:30 గంటల సమయంలో ఆమె ఇంట్లోకి ప్రవేశించి బండరాయితో తలపై కొట్టి హత్య చేశాడు. బంగారు చెవి కమ్మలు తీసుకున్న అనంతరం బీరువా పగలగొట్టి విలువైన వస్తువుల కోసం వెతికాడు. మృతదేహాన్ని కర్రలతో కప్పి పరారయ్యాడు. చెవి కమ్మల విక్రయంలో నామేవత్ ప్రవీణ్ (22, టి.ఆర్.నగర్) సహకరించగా, రాపర్తి మహేష్ (28, టి.ఆర్.నగర్) వాటిని తన వద్ద ఉంచుకున్నాడు. అందుకు వచ్చిన నగదు మహేష్ ద్వారా ధనుంజయ్‌కు చేరింది. కేసు ఛేదనలో పాల్గొన్న ఆసిఫాబాద్ డీఎస్పీ బి.అశోక్, టౌన్ సీఐ బి.రవికుమార్, ఏఎస్ఐ భోజ గౌడ్, కానిస్టేబుళ్లు ప్రేమ్ కుమార్, శేషారావు, సాగర్‌లను ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ ప్రశంసించారు.

## మారెళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు

స్వరాష్ట్రంలో సాగునీటి రంగానికి పెద్దపీట వేసిన కేసీఆర్

రేగా కాంతారావు కృషికి నిదర్శనం మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, (పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి-వల్లెపోగు రాము)అశ్వాపురం సెప్టెంబర్ 24:-** అశ్వాపురం మండలం మారెళ్లపాడులో ఇటీవల ప్రారంభమైన ఎత్తిపోతల పథకాన్ని బీఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి,సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి,గొర్రెముచ్చు వెంకట రమణ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ద్వారా తుమ్మలచెరువు ప్రాంతానికి అందనున్న సాగునీటి ప్రయోజనాలను వారు పరిశీలించారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత లభించిందన్నారు. కాళేశ్వరం, సీతారామ తదితర సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం సైతం సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందించే దిశగా చేపట్టిన కీలకమైన కార్యక్రమాల్లో ఒకటని వారు తెలిపారు. ఈ పథకం కోసం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు రేగా కాంతారావు చేసిన కృషి, ప్రభుత్వంపై తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగానే ఈ ప్రాజెక్టు సాకారమైందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం అందుబాటులోకి రావడంతో స్థానిక రైతులకు సాగునీటి భరోసా పెరగడంతో పాటు, తుమ్మలచెరువు పరిసర ప్రాంతాల్లో వ్యవసాయానికి మరింత ఊతం లభిస్తుందని వారు అన్నారు.

# సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా

ప్రజలకు మర్యాదపూర్వకంగా,నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలి



**పోరు తెలంగాణ,పెద్దపల్లి, సెప్టెంబర్ 24 :** సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ,స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,కేసులు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు.స్టేషన్ పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు,నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు,పరిధిలోని గ్రామాల పరిస్థితులు, శాంతిభద్రతల పరిస్థితి,పోలీస్ స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై ఎస్ఐను సీపీ అడిగి తెలుసుకున్నారు. 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులు మరియు ప్రజలకు అందించే పోలీస్ సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని సూచించారు. రౌడీషీటర్లు,సస్పెక్ట్ షీట్‌లో ఉన్న వ్యక్తులు,ఇతర నేరస్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ,వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సీపీ సందర్శించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, మరిన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాజీవ్ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంబంధిత ప్రభుత్వ శాఖలు,సంస్థలతో సమన్వయం చేసుకుంటూ రహదారి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేసి,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సీపీ సూచించారు.ఈ తనిఖీలో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ రావు,ఎస్ఐ చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలుస్తాం

రేగడి మద్దికుంట లో ఇంజనీరింగ్ విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఔట్సోర్సింగ్ ఉద్యోగం ప్రభుత్వ విప్ విజయ రమణారావు



**పోరు తెలంగాణ,పెద్దపల్లి, సెప్టెంబర్ 24 :** ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థికి పురుగుల మందు తాగించి అతి దారుణంగా హత్య చేసిన ఘటనలో నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలో అమృత రాణి కుటుంబాన్ని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాగూర్ మక్కాన్ సింగ్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ ఝా కిషోర్ తో కలిసి మంత్రి మృతురాలు తండ్రి ఇసాక్ తల్లి రజితల పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఇంజనీరింగ్ చదువుతూ హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదువుతున్న అమృతరాణి అనే విద్యార్థిని సింగరేణిలో ఎంట్రన్షిప్ చేస్తుందని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 13వ తేదీన ఇద్దరు వ్యక్తులు ఆమెకి పురుగుల మందు తాగించి అతి పాశవీకంగా హత్య చేశారని ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థిని హత్యకు కారణమైన వారిని పోలీసులు 24 గంటల్లోపు అరెస్టు చేశారని మంత్రి తెలిపారు. దోషులకు చట్టపరంగా కఠిన శిక్ష పడేవిధంగా పోలీసులు చార్జిషీటు దాఖలు చేయాలని రామగుండం సీపీని మంత్రి ఆదేశించారు.భవిష్యత్తులో దళితులపై పేదలపై ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు సంబంధించి 2013 తర్వాత ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి హై లెవెల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష నిర్వహించారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. మృతి చెందిన అమృతరాణి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి అడ్లూరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బాధ్యత కుటుంబానికి రూ. 4.12 లక్షల పరిహారం అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మరో నాలుగు లక్షల 12,000 అందజేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇల్లు తో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని ప్రకటించినందుకు ఎమ్మెల్యే విజయరమణారావు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

**బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు..ప్రభుత్వ విప్ విజయ రమణారావు.**

ఇంజనీరింగ్ విద్యార్థిని అమృతరాణి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు తో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగం అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు. జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి దోషులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకుంటామని విజయ రమణారావు తెలిపారు. ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చు తానే భరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

**మహిళలపై దాడులను ఉపేక్షించేది లేదు-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్..**

రాష్ట్రంలో మహిళలపై వేధింపులకు పాల్పడిన వాళ్లు ఎంతటి వారైనా శిక్షించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ సింగరేణిలో దళితులపై దాడులు జరుగుతున్నాయని విచారణ జరిపించి బాధ్యులైన సింగరేణి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అర్హులైన నిరుపేదలకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక.. పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యం

లక్కీ డ్రా ద్వారా 360 మంది లబ్ధిదారుల ఎంపిక





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 24(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం) :** అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఎలాంటి రాజకీయ జోక్యానికి తావులేకుండా పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. పాల్వంచ పురపాలక సంఘం పరిధిలోని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపునకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను గురువారం స్థానిక పెద్దమ్మగుడి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజమైన నిరుపేదలను గుర్తించి వారికి ఇళ్లు అందించాలనే ఉద్దేశంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 360 మంది లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. గూడు లేని పేదలకు సొంత ఇల్లు సమకూర్చాలన్న సంకల్పంతో ఎంపిక ప్రక్రియను నిష్పక్షపాతంగా పూర్తి చేశామని పేర్కొన్నారు. సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు దక్కడం సంతోషకరమైన విషయమని, లబ్ధిదారుల ముఖాల్లో కనిపించిన ఆనందం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుతం ఇళ్లు పొందలేకపోయిన అర్హులైన వారికి కూడా దశలవారీగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పేదల మౌలిక వసతులు, నివాస సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన నిరుపేదలకు చేరేలా పారదర్శకతకు పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, ఆర్డీఓ మధు, కార్పొరేషన్ కమిషనర్ కె. సుజాత, తహసీల్దార్ దారా ప్రసాద్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుల అరెస్ట్



**పోరు తెలంగాణ లక్షెట్టిపేట, సెప్టెంబర్ 24 :** దండేపల్లి మండలం నంబాల గ్రామానికి చెందిన బండె అలియాస్ బండ సురేష్ అనే వ్యక్తి రేషన్ బియ్యాన్ని దొంగతనంగా విక్రయించడం మరియు అక్రమంగా కలప నరకడం వంటి కార్యకలాపాలు చేస్తుండేవాడు. ఈ క్రమంలో సంబంధిత అధికారులు అతడిని పట్టుకున్నప్పుడు, తనను పట్టించింది ఫిర్యాదిదారుడైన పర్సనేని అనిల్ అనే అనుమానంతో అతనిపై పగ పెంచుకున్నాడు. తన అక్రమ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగించేందుకు, ఎలాగైనా అనిల్‌ను చంపాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకు సంబంధించి గతంలో కూడా అతడు అనిల్‌ను బెదిరించి, చంపుతానని హెచ్చరించి, తగిన అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ నేపథ్యంలో తేదీ: 23.09.2026 న అనిల్, తన స్నేహితులు అక్కల వినయ్ మరియు కోట విష్ణువర్ధన్ లతో కలిసి లక్సెట్టిపేటలోని మణికశేట పూజ స్టోర్‌లో వినాయక చవితి పూజా సామాగ్రిని కొనుగోలు చేస్తున్న సమయంలో, మధ్యాహ్నం 3:00 గంటల ప్రాంతంలో ూ1 ్శ ూ7, ముందుగా పథకం ప్రకారం అనిల్‌ను ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో కర్రలు, ఇనుప రాడ్లు తీసుకుని కారులో వచ్చి అతనిపై దాడి చేశారు. కారు నెంబర్ ూ02జు+ 1011 ను అతనిపైకి పోనిచ్చి తొక్కించి చంపాలని ప్రయత్నించగా, అనిల్ ఎలాగోలా తప్పించుకున్నా కాళ్లకు గాయాలయ్యాయి. అనంతరం నిందితులు అతని గొంతు పట్టుకుని నొక్కారు మరియు రోడ్డుపై పడేసి కడుపుపైనా, శరీరంలోని ఇతర భాగాలపైనా తొక్కారు. ఆ సమయంలో వెంట ఉన్న అక్కల వినయ్ మరియు కోట విష్ణువర్ధన్ అనిల్‌ను నిందితుల నుండి విడిపించారు. చుట్టుపక్కల ప్రజలు అక్కడకు చేరుకోవడంతో నిందితులు అక్కడి నుండి పారిపోయారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టగా, పైన పేర్కొన్న ఏడుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగింది. వారి వద్ద నుండి పైన పేర్కొన్న వాహనాలు, కర్రలు, ఇనుప రాడ్లు మరియు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని రిమాండ్ నిమిత్తం కోర్ట్ కు పంపించడం జరిగింది. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది అని లక్షట్ పేట ఎస్సై తెలిపాడు.

# అన్నదానంలో మతాలకు అతీతంగా చిన్నారి సేవ



గణనాథుడి సేవలో ముస్లిం బాలుడి మానవత్వం.. గ్రామస్తుల అభినందనలు

**పోరు తెలంగాణ నెక్కొండ సెప్టెంబర్ 24 :** మతాలకు అతీతంగా మానవత్వమే గొప్పదని చాటిచెప్పాడు ఓ ముస్లిం చిన్నారి. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర బస్టాండ్ సమీపంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీ కుమారుడు మహమ్మద్ రెహాన్ (8) ఎనిమిది సంవత్సరాలుగా బాలుడు గణనాథుని సేవా కార్యక్రమంలో పాల్గొన్నాడు. అన్నదాన కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ప్లేట్లు అందిస్తూ, మంచినీరు పోస్తూ తనవంతు సేవ చేశాడు. చిన్న వయసులోనే మతాలకు అతీతంగా గణనాథుడి సేవలో భాగస్వామి కావడం పలువురిని ఆకట్టుకుంది. రెహాన్ సేవాభావాన్ని చూసిన గ్రామస్తులు, గ్రామ సర్పంచ్ కోల లక్ష్మణ్, కాషాబోయిన మల్లయ్య , నంచర్ల లక్ష్మణ్ చారి , పైండ్ల రాములు, బోనాల సమ్మయ్య ,కుంట సాయి, మెండే నరసయ్య , కోల చిన్న సమ్మయ్య, వరంగంటి సావిత్రి, వరంగంటి కవిత, కీర్తి పద్మ, అభినందించారు. చిన్నారి చూపిన ఈ సేవాభావం సోదరభావం, మతసామరస్యానికి చక్కటి ఉదాహరణగా నిలిచిందని పేర్కొన్నారు.

# కే టి పి ఎస్ వద్ద ఉద్రిక్తత




బి ఆర్ ఎస్ బృందాన్ని అడ్డు కున్న పోలీసులు

మహిళా కార్పొరేటర్సింధు కు గాయాలు

ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి వనమా,మాజీ ఎమ్మెల్యే మెచ్చా, బీఆర్ఎస్ నాయకులు దిండిగల, కాపు సీతామహాలక్ష్మీ తదితర ప్రముఖులతో కలిసి కేటీపీఎస్ సందర్శన

**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 24(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** బొగ్గు సరఫరా లేక విద్యుత్ ప్లాంట్లు వెలవెలబోతున్నాయంటూ టిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మెచ్చ నాగేశ్వరావు బృందం గురువారం పాల్వంచ కేటీపీఎస్ లో సందర్శనకు వెళ్లారు.. ఈ సందర్శనలో గేటు వద్దనే బి ఆర్ఎస్ బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు సుమారు గంటసేపు తోపులాట జరిగింది... ఈ తోపు లాటలో కార్పొరేటర్ సింధుకు గాయం ఐనది. కిందపడిన పోలీసులు పట్టించుకోలేదు..అనంతరం కేవలం ఐదుగురిని ప్లాంట్ లో కనిపించడంతో వారు ప్లాంట్లో జరిగే విద్యుత్ ఉత్పత్తి బొగ్గు నిల్వ లను పరిశీలించి వాస్తవాలను తెలుసుకొని బయటకు వచ్చారు అనంతరం గేటు వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీ వద్దిరాజు మాట్లాడారు. చేతగాని దద్దమ్మ ప్రభుత్వంలో వ్యవసాయ రంగంలో తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్నదని,రైతాంగం నిర్వేదంతో,బాధల్లో ఉన్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయానికి సాగునీళ్లు, విత్తనాలు, కరెంట్,యూరియా సక్రమంగా సరఫరా చేయకుండా సందర్భంగా ఎంపీ రవిచంద్ర విలేకరులతో మాట్లాడుతూ, వ్యవసాయ రంగాన్ని కాంగ్రెస్ సర్కార్ నిర్వీర్యం చేస్తున్న తీరును దుయ్యబట్టారు.సాగునీళ్ల,కరెంట్ సక్రమంగా సరఫరా చేస్తే పంటలు పండుతాయని, వాటిని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాల్సి వస్తుందని..వాటిని నెరవేర్చడం చేతగాకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగాన్ని,రైతన్నల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారన్నారు.కేసీఆర్ సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక బంగారుమయంగా తీర్చిదిద్దారని, తీవ్ర నష్టాలలో సింగరేణి సంస్థను లాభాల బాట పట్టించారని ఎంపీ రవిచంద్ర కొనియాడారు.థర్మల్ పవర్ స్టేషన్ల సింగరేణి సంస్థకు సుమారు 55వేల కోట్ల రూపాయలు బకాయి పడ్డాయని,నాణ్యమైన 9,10 జీ బొగ్గు సరఫరా లేక,మిషనరీ కూడా పాతబడిపోవడంతో విద్యుదుత్పత్తి నిలిచిపోయిందని అధికారులు చెప్పారన్నారు.నాణ్యమైన బొగ్గును ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర లకు సరఫరా చేస్తూ విద్యుత్ శాఖ చూస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇక్కడి కేటీపీఎస్,బీటీపీఎస్ లను ఏ మాత్రం కూడా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.పవర్ స్టేషన్ లో సరిపడు బొగ్గు నిల్వలు లేవని,ఉన్నవి కూడా నాణ్యత లేని 13,14 జీ రకానివి అని,9,10 జీ రకం ల్యాబ్ లో ఉన్నట్లు అధికారులు తనతో అనడం శోచనీయమని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే కరెంట్ ఉండదని,తీగలపై బట్టలు ఆరేసుకోవాల్సిన దుస్థితి నెలకొంటుందని కొందరు నాయకులు అవహేళన చేశారన్నారు.కేసీఆర్ ముందుచూపు,పక్కా ప్రణాళికతో విద్యుదుత్పత్తి 7వేల నుంచి 20వేల మెగావాట్లకు పెంచి చూపి విమర్శకుల నోళ్లు మూయించారని ఎంపీ రవిచంద్ర వివరించారు.కేసీఆర్ పాలనలో సాగునీళ్లు, విద్యుత్, విత్తనాలు, యూరియా,రైతుబంధు ద్వారా పెట్టుబడి అందడంతో,పంటలు సమృద్ధిగా పండడం, ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడంతో రైతన్నలు,ప్రజలు సంతోషంగా జీవించారన్నారు.ఈ కాంగ్రెస్ పాలనలో అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయని రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు బాధపడుతున్నారని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తమ కష్టాలన్నీ తీరుతాయని ఎదురు చూస్తున్నారని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.అంతకుముందు ఎంపీ రవిచంద్ర తదితర ప్రముఖులు భారతరత్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్, దివంగత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాం తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.కేటీఆర్ పిలుపు మేరకు వద్దిరాజు నేతృత్వంలో వనమా ఆధ్వర్యాన వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు కేటీపీఎస్ వద్దకు తరలివచ్చి పంటలు ఎండిపోకుండా నాణ్యమైన కరెంట్ సరఫరా చేయాలంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్,కాపు సీతామహాలక్ష్మి, వేల్పుల దామోదర్,గోవాడ గుణచరిత్,బత్తుల మధుచంద్,సింధూతపస్వి,మల్లెల రవిచంద్ర,రాజు గౌడ్,లావుడ్య సత్యనారాయణ, చింతలపూడి జగన్, బండారు రుక్మేందర్, అనుదీప్,నవతన్,భూపతి శ్రీనివాసరావు,అన్వర్,సంగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాపిల్ పండ్లను రోజుకు ఒక్కటే తినాలా..? ఎక్కువ తింటే ఏమవుతుంది..?



యాపిల్ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. యాపిల్ పండ్లలోనూ అనేక రకాలు ఉంటాయి. మనకు మన దేశంలో పండే యాపిల్స్‌తోపాటు విదేశీ యాపిల్స్ కూడా అందుబాటులో ఉంటున్నాయి. అయితే యాపిల్ పండ్లను రోజూ తినడం వల్ల ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతుంటారు. రోజుకో యాపిల్ పండును తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే ఉండదని అంటుంటారు. అయితే యాపిల్ పండ్లను నిజంగా రోజుకు ఒక్కటే తినాలా..? ఎక్కువ తినకూడదా..? యాపిల్ పండ్లలో ఉండే పోషకాలు ఏమిటి..? వీటి వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..? అని చాలా మందికి సందేహాలు వస్తుంటాయి. ఈ క్రమంలోనే వీటికి నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**పోషకాలు అధికం..**

యాపిల్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. షుగర్ లెవల్స్‌ను తగ్గించి డయాబెటిస్ అదుపులో ఉండేలా చేస్తుంది. ఈ పండ్లలో ఉండే ఫైబర్ కారణంగా మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. యాపిల్ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం కారణంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లలో ఉండే పెక్టిన్ కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. యాపిల్ పండ్లలో అధికంగా ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్ హృదయ సంబంధిత సమస్యలు రాకుండా చూస్తుంది. యాపిల్ పండ్లు బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్, నీరు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**డయాబెటిస్ సమస్యకు..**

యాపిల్ పండ్లలో ఉండే ఫైబర్ కారణంగా మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు గ్లూకోజ్ గా మారి రక్తంలో వేగంగా కలవకుండా నిరోధించవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ పెరగకుండా నియంత్రణలో ఉంటాయి. శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజూ ఒక యాపిల్ పండును తినే వారిలో టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని తేలింది. యాపిల్ పండ్లలో ఉండే పెక్టిన్ కారణంగా ఇది ప్రీబయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. అందువల్ల యాపిల్ పండ్లను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. యాపిల్ పండ్లలో ఉండే అధిక యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు.

# ఇండియా, మోదీ నాకు మంచి సన్నిహితులే: డోనాల్డ్ ట్రంప్



లండన్: వాణిజ్య యుద్ధం నేపథ్యంలో అమెరికా, భారత్ మధ్య సంబంధాలు బలహీనపడ్డ విషయం తెలిసిందే. అయితే ప్రధాని మోదీపై మాత్రం ట్రంప తన ప్రశంసలను ఆపడం లేదు. ప్రధాని మోదీకి తాను సన్నిహితంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. సెప్టెంబర్ 17వ తేదీన మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనతో ఫోన్‌లో మాట్లాడినట్లు ట్రంప్ వెల్లడించారు. ఇండియాకు చాలా దగ్గరగా ఉన్నానని, ప్రధాని మోదీ కూడా తనకు దగ్గరి వ్యక్తే అని, ఫోన్‌లో మాట్లాడి బర్త్‌డే విషెస్ చెప్పినని, తమ మధ్య మంచి సంబంధాలు ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని చెప్పడం గమనార్హం.రష్యా వద్ద ఇంధనం కొంటున్న భారత్‌పై అదనపు సుంకాలు విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. భారతీయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను అమెరికా 50 శాతానికి పెంచడంతో రెండు దేశాల మధ్య ప్రచ్ఛన్న వాణిజ్య యుద్ధం సాగుతోంది. అయితే ద్వైపాక్షిక చర్చల ద్వారా వాణిజ్య సమస్యలను పరిష్కరించుకోనున్నట్లు చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ వీ అనంత నాగేశ్వరన్ తెలిపారు.

# ఈ సహజసిద్ధమైన డ్రింక్స్‌లో దేన్నయినా సరే రోజూ తాగండి.. మీ లివర్ క్లీన్ అవుతుంది..!



ప్రస్తుత తరుణంలో మనం పాటిస్తున్న అనేక ఆహారపు అలవాట్లు, జీవన విధానం, ఇతర కారణాల వల్ల చాలా మంది అధికంగా బరువు పెరుగుతున్నారు. అలాగే డయాబెటిస్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. కొందరు పలు ఇతర రోగాలతో కూడా సతమతం అవుతున్నారు. అయితే చాలా వరకు వ్యాధులు సరైన జీవనశైలిని పాటించకపోవడం వల్లనే వస్తాయి. ఇక లివర్ ఆరోగ్యం విషయానికి వస్తే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి వల్ల లివర్ ఆరోగ్యం కూడా అప్పుడప్పుడు మందగిస్తుంది. దీన్ని పట్టించుకోకపోతే తీవ్రమైన లివర్ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే మనం ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పలు రకాల సహజసిద్ధమైన డ్రింక్స్‌ను ఇంట్లోనే తయారు చేసుకుని తరచూ తాగడం వల్ల లివర్ పనితీరు మెరుగు పడుతుంది. లివర్‌లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది.

**నిమ్మరసం, అల్లం..**

లివర్‌ను క్లీన్ చేసేందుకు గాను ఉపయోగపడే సహజసిద్ధమైన డ్రింక్స్ ఏమిటో, వాటిని ఎలా తయారు చేసుకోవాలో, వాటి వల్ల కలిగే లాభాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. లివర్ క్లీన్ అయ్యేందుకు గాను నిమ్మరసం, అల్లం రసం ఎంతగానో దోహదం చేస్తాయి. ఈ డ్రింక్‌ను తయారు చేసేందుకు గాను ముందుగా ఒక కప్పు గోరు వెచ్చని నీళ్లను తీసుకోవాలి. అందులో సగం నిమ్మకాయ ముక్కను పూర్తిగా పిండాలి. అందులోనే కొద్దిగా అల్లం రసం కూడా వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజూ ఉదయం పరగడుపునే సేవించాలి. తరువాత 30 నిమిషాలు వేచి ఉండి బ్రేక్ ఫాస్ట్ చేయాలి. ఇలా రోజూ ఈ డ్రింక్‌ను ఎప్పటికప్పుడు తయారు చేసి తాగడం వల్ల లివర్ లోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది. నిమ్మరసం, అల్లం రసంలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌ను క్లీన్ చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి.

**పసుపు, బీట్ రూట్ జ్యూస్..**

లివర్‌ను క్లీన్ చేసేందుకు పసుపు, బీట్ రూట్ జ్యూస్ ఎంతగానో దోహదం చేస్తుంది. ఒక చిన్న బీట్ రూట్‌ను తీసుకుని ముక్కలుగా కట్ చేయాలి. అనంతరం ఆ ముక్కలను మిక్సీలో వేయాలి. అందులోనే కొద్దిగా పసుపు వేసి కలపాలి. తరువాత జ్యూస్‌లా పట్టాలి. అవసరం అయితే కొద్దిగా నీళ్లను కలుపుకోవచ్చు. ఇలా తయారు చేసిన మిశ్రమంలోంచి ఒక కప్పు మోతాదు జ్యూస్‌ను తీసుకుని ఉదయం పరగడుపునే సేవించాలి. ఇలా ఈ మిశ్రమాన్ని రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. లివర్ క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ తాగుతుంటే లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఫ్యాటీ లివర్ నుంచి త్వరగా బయట పడవచ్చు.

**డాండెలియోన్ వేరు..**

డాండెలియోన్ అనే మొక్కకు చెందిన వేర్లు కూడా లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ మొక్కకు చెందిన ఎండబెట్టిన వేర్లు మనకు మార్కెట్ లో లభిస్తాయి.

# గూడెంలో ఘనంగా గోపాల కాలువలు కార్యక్రమం



**పోరు తెలంగాణ పతినిధి రవి సెప్టెంబర్ 24 దండేపల్లి :** దండేపల్లి మండలం గూడెం గ్రామంలో రామ్ సేన యూత్ ఆధ్వర్యంలో గోపాలకాలువలు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి వేషధారణలో యువకులు, గోపికల వేషధారణలో మహిళలు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామ ప్రజలు, పెద్దలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రామ్ సేన యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో సందడి వాతావరణాన్ని నెలకొల్పింది.

# "తుఫాన్" ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం...!!

బాధితులకు ఆత్మీయ పరామర్శ...

అండగా ఉంటామని "భరోసా"

సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలంటూ ఆదేశాలు







**భద్రాద్రి కొత్తగూడెం, పోరు తెలంగాణ పినపాక నియోజకవర్గం ప్రతినిధి, భూర్గంపాడు సెప్టెంబర్ 24:-** బూర్గంపహాడ్: మండల పరిధిలోని పీ బంజర, వేపలగడ్డ పంచాయతీల పరిధిలో అనూహ్యంగా ఏర్పడిన భారీ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలను, బాధిత కుటుంబాలను నేరుగా కలిసి వారి సమస్యలను,ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి అవసరమైన వైద్య సహాయం అందేలా చూడాలని, ఇల్లు కోల్పోయిన అర్హులైన బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని, అలాగే తుఫాను కారణంగా ఏర్పడిన విద్యుత్ అంతరాయాలను వెంటనే పరిష్కరించి విద్యుత్ పునరుద్ధరణకు, తాగునీటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పరిపూర్ణంగా, పరిశీలించి, భాదితకుటుంబాలకు జరిగిననష్టాన్ని నమోదుచేసి అవసరమైన సహాయాన్ని త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రకృతి వైపరీత్య

**కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న**

ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని, బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు, విద్యుత్, తాగునీరు, వైద్య సహాయం తదితర సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా తన వంతు కృషి చేస్తానని భాదిత కుటుంబాలకు, ఆయా ప్రాంత ప్రజలకు "భరోసా" కల్పించిన పినపాక నియోజకవర్గ శాసనసభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు...!!

# హుడా కాలనీ గణేష్ వద్ద అన్న సమారాధన ( అన్నదానం) కార్యక్రమం




**పోరు తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 24 :** శేర్లింగంపల్లి పరిధిలోని హుడా కాలనీలో కూడా గణేష్ ఉత్సవ కమిటీ వారు గణేష్ పండుగ సందర్భంగా . ఈరోజు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. రాజకీయ నాయకులు. సామాన్య భక్తులు గణేష్ మండపం వద్దకి వచ్చి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించి పునీతులైనరని కమిటీ వారు తెలిపారు. అన్న సమానదాన కార్యక్రమానికి సామాన్య భక్తులు 3000 మందికి పైగా వచ్చి స్వామివారి అన్న సమారాధన కార్యక్రమం విజయవంతం చేశారని కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుప్రజా గ్రూప్ అధినేత తుడి ప్రవీణ్,సునీల్, శేర్లింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగదీశ్వర్ గౌడ్. పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారని. అలాగే రేపు ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని కార్యక్రమంలో ముందుగా లడ్డు వేలం పాట నిర్వహిస్తామని హుడా కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ వాళ్లు తెలిపారు.

# సూపర్ బ్రెయిన్ కోసం యోగా.. బాబా రాందేవ్ సలహాలు పాటిస్తే అద్భుతాలు పక్కా



ఈ పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత అనేది చాలా అవసరం. వీటిని కొన్ని ఈజీ పద్ధతులతో పెంచుకోవచ్చని బాబా రామ్‌దేవ్ చెబుతున్నారు. దీన్ని కోసం కొన్ని ఆసనాలను సూచించారు. వీటిని ప్రతిరోజూ సాధన చేస్తే మెదడు కార్యకలాపాలను నేరుగా పెంచుతాయి. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెంచుకోవడానికి చాలామంది రకరకాల మార్గాలను అన్వేషిస్తుంటారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులకు పదునైన మెదడు చాలా అవసరం. ఈ నేపథ్యంలో యోగా గురువు బాబా రాందేవ్ కొన్ని సులభమైన పద్ధతులను సూచించారు. రోజూ యోగా, ప్రాణాయామం చేయడంతో పాటు సరైన ఆహారం తీసుకుంటే మెదడు శక్తి, జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకోవచ్చని ఆయన చెబుతున్నారు.

**మెదడుకు పదును పెట్టే యోగాసనాలు**

మెదడు చురుగ్గా పనిచేయడానికి యోగాలో కొన్ని ప్రత్యేకమైన ఆసనాలు ఉన్నాయి. బాబారామ్‌దేవ్ ప్రత్యేకంగా సూపర్‌బ్రెయిన్ యోగా అనే వ్యాయామాన్ని సిఫార్సు చేస్తున్నారు. ఇది చాలా సులభంగా అనిపించినా, మెదడును శక్తివంతం చేయడానికి గొప్ప మార్గం. పిల్లలకు ఇది చదువులో ఏకాగ్రతను పెంచుతుంది.. పెద్దలలో మానసిక అలసటను తగ్గిస్తుంది.

**సూర్య నమస్కారం: మెరుగైన రక్త ప్రసరణ కోసం**

రామ్‌దేవ్ ప్రకారం.. సూర్య నమస్కారం అత్యంత ప్రయోజనకరమైన యోగా.

# ఈ సారి ఒకే క్లిక్‌తో క్షణాల్లోనే అకౌంట్లోకి నగదు ఈపీఎఫ్‌వో నుంచి మరో అప్డేట్ ఖాతాదారులకు పండుగే




గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వడ్డీని ఈపీఎఫ్ఓ ఇప్పటికే జమ చేసింది. ఈ సారి ఆటోమేటెడ్ విధానంలో సులభంగా,వేగంగా వడ్డీ జమ చేసినట్లు తెలిపింది. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ చేసింది. వడ్డీ జమ అయిందా.. లేదా అనేది సలువుగా తెలుసుకోవచ్చు. ఎలా అంటే.. తమ ఖాతాదారులకు ఈపీఎఫ్ఓ గుడ్ న్యూస్ తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక వడ్డీని జమ చేసినట్లు స్పష్టం చేసింది. ఆటోమేటెడ్ వార్షిక వడ్డీ క్రెడిట్ ద్వారా 34 కోట్లకుపైగా ఖాతాదారుల అకౌంట్లలో రూ. 1.44 లక్షల కోట్లకుపైగా వడ్డీని జమ చేసినట్లు తెలిపింది. 8.25 శాతం వడ్డీ రేటు ప్రకారం ఆటోమేటిక్‌గా లెక్కించి చెల్లింపులు జరిగాయంది. ఆటోమేటెడ్ విధానం వల్ల వేగంగా, సజావుగా, అవాంతరాలు లేకుండా క్రెడిట్ చేసినట్లు పేర్కొంది. సింగిల్ క్లిక్‌తో ఈ సారి వడ్డీని అందరి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపింది. ఈ మేరకు తాజాగా ఈపీఎఫ్ఓ తన ఎక్స్ ఖాతాలో దీని గురించి పోస్ట్ చేసింది. గతంలో ఈపీఎఫ్ఓ వడ్డీ జమ చేయడానికి నెలల తరబడి సమయం పట్టేది. ఖాతాదారులకు అందాల్సిన వడ్డీని లెక్కించి క్రెడిట్ చేసేందుకు కొన్ని నెలల టైమ్ పట్టేది. అంతేకాకుండా సర్వర్ సమస్యలు, టెక్నికల్ ప్రాబ్లంలు ఉండేవి. కానీ ఈపీఎఫ్‌వో ఇటీవల కొత్త సంస్కరణలను తీసుకొచ్చింది. ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మరింత మెరుగుపర్చింది. క్లెయిమ్స్ ప్రాసెస్, వడ్డీ జమలో ఆటోమేటెడ్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టింది. దీని ద్వారా రూ.5 లక్షల్లోపు క్లెయిమ్స్‌ను మూడు రోజుల్లోనే క్లియర్ చేస్తోంది. గతంలో క్లెయిమ్స్ ప్రాసెస్ మాన్యువల్ వెరిఫికేషన్ ఉండేది. అధికారులు డాక్యుమెంట్స్, కేవైసీ వివరాలు పరిశీలించి ప్రాసెస్ చేసేవారు. కానీ ఇప్పుడు మాన్యువల్ జోక్యాన్ని తగ్గించి సిస్టమ్ ఆటోమేటిక్‌గా క్లెయిమ్ సెటిల్ చేసే విధానాన్ని ప్రవేశపెట్టారు. దీని వల్ల క్లెయిమ్స్ వేగంగా జరుగుతున్నాయి.

పీఎఫ్ వడ్డీ జమ అయిందా.. లేదా? అనేది ఎలా తెలుసుకోవాలి..?

పీఎఫ్ వడ్డీ జమ అయిందా.. లేదా అనేది క్షణాల్లోనే తెలుసుకోవచ్చు. నాలుగు మార్గాల్లో దీనిని తెలుసుకోవచ్చు.

9966044425 నెంబర్‌కు పీఎఫ్ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ నుంచి మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా తెలుసుకోవచ్చు

ఇక EPFOHO UAN ENG లేదా జ్రూఖీూూ ఖూాచీ ంజూా అని టైప్ చేసి 7738299899కి ఎస్ఎంఎస్ పంపడం ద్వారా కూడా తెలుసుకోవచ్చు ఉమాంగ్ యాప్ ఓపెన్ చేసి ఈపీఎఫ్ఓ అని సెర్చ్ చేయాలి. అనంతరం వ్యూ పాస్ బుక్ ఆప్షన్ ఎంచుకుని యూఏఎన్ నెంబర్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత మీ పాస్ బుక్ ఓపెన్ అవుతుంది ఈపీఎఫ్ఓ పోర్టల్ ద్వారా కూడా వడ్డీ జమ అయిందా.. లేదా అనేది తెలుసుకోవచ్చు. వెబ్ సైట్ తెరిచాక పాస్ బుక్ ఆప్షన్ సెలక్ట్ చేసుకుని యూఏఎన్ నెంబర్, పాస్ వర్డ్ నమోదు చేయాలి. ఆ తర్వాత పాస్ బుక్ స్క్రీన్‌పై కనిపిస్తుంది. అందులో దిగువ భాగాన వడ్డీ ఎంట్రీ దగ్గర ఎంత వడ్డీ జమ అయిందనేది కనిపిస్తుంది.

# పండుగల వేళ భారీ ఊరట..! వంట నూనెల ధరలపై కేంద్రం కీలక నిర్ణయం!



పండుగ సీజన్‌కు ముందు వంట నూనెల ధరలను అదుపులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పామాయిల్, సోయాబీన్ ఆయిల్, పొద్దుతిరుగుడు నూనె సహా ముడి, శుద్ధి చేసిన వంట నూనెలపై దిగుమతి సుంకాలను తగ్గించింది. కొత్త సుంక రేట్లు సెప్టెంబర్ 24 అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. పండుగ సీజన్‌కు ముందు వంట నూనెల ధరలను అదుపులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పామాయిల్, సోయాబీన్ ఆయిల్, పొద్దుతిరుగుడు నూనె సహా ముడి, శుద్ధి చేసిన వంట నూనెలపై దిగుమతి సుంకాలను తగ్గించింది. కొత్త సుంక రేట్లు సెప్టెంబర్ 24 అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. తాజా నిర్ణయం ప్రకారం.. ముడి సోయాబీన్ నూనె, ముడి పామాయిల్‌పై ప్రాథమిక కస్టమ్స్ సుంకం (దీజణ) 10 శాతం నుంచి 5 శాతానికి తగ్గింది. ముడి పొద్దుతిరుగుడు నూనెపై దీజణను 10 శాతం నుంచి సున్నాకు తగ్గించారు. ఇక శుద్ధి చేసిన సోయాబీన్ నూనె, పామాయిల్‌పై దిగుమతి సుంకం 32.5 శాతం నుంచి 27.5 శాతానికి తగ్గింది. శుద్ధి చేసిన పొద్దుతిరుగుడు నూనెపై సుంకం 32.5 శాతం నుంచి 22.5 శాతానికి తగ్గించారు. దిగుమతి సుంకాలు తగ్గడంతో విదేశాల నుంచి నూనెలను దిగుమతి చేసుకునే ఖర్చు తగ్గే అవకాశం ఉంది. ఈ ప్రయోజనం దిగుమతిదారులు, రిఫైనర్లు, డిస్ట్రిబ్యూటర్లు, రిటైలర్ల వరకు సరఫరా గొలుసులో పూర్తిగా బదిలీ అయితే వినియోగదారులకు కూడా ధరల పరంగా కొంత ఊరట లభించనుంది. గతంలోనూ ప్రభుత్వం దిగుమతి సుంకాలను తగ్గించినప్పుడు ఆ ప్రయోజనం వినియోగదారులకు చేరేలా చర్యలు తీసుకుంది. పండుగల సమయంలో వంట నూనెలకు డిమాండ్ సాధారణంగా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో తాజా సుంక తగ్గింపు దేశీయ మార్కెట్లో సరఫరా, ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే అంతర్జాతీయ నూనె ధరలు, రూపాయి మారకం విలువ, దిగుమతి వ్యయం వంటి అంశాలు కూడా రిటైల్ ధరలను ప్రభావితం చేస్తాయి

# బంగారం కొంటున్నారా? ఈ తప్పులు అస్సలు చేయకండి లేదంటే నష్టపోవడం ఖాయం!




భారతీయులకు బంగారం కేవలం ఆభరణం మాత్రమే కాదు, ఒక ముఖ్యమైన పెట్టుబడి మార్గం కూడా. అయితే, పసిడి ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు సరైన అవగాహన లేకపోతే తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది.

ముఖ్యంగా బంగారంపై హాల్‌మార్క్,6 అంకెల ఎఖ×ఱ కోడ్ ఉందో లేదో ఖచ్చితంగా తనిఖీ చేయాలి. కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటిస్తే మీ కష్టార్జితానికి తగిన విలువ లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఆ వివరాల్లేంటో ఇప్పుడు చూద్దాం.. భారతీయ సంస్కృతిలో బంగారానికి ఉన్న ప్రాధాన్యత ప్రత్యేకమైనది. పండుగలు, వివాహాలు, శుభకార్యాల సమయంలో జనాలు భారీగా పసిడి కొనుగోలు చేస్తుంటారు. చాలామంది బంగారాన్ని అత్యవసర సమయాల్లో ఉపయోగపడే సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తారు. అయితే, జ్యువెలరీ షాపుకు వెళ్లి బంగారం కొనేటప్పుడు కొన్ని ప్రాథమిక విషయాలు తెలియకపోతే వ్యాపారులు చెప్పిన ధరకు మోసపోయే అవకాశం ఉంది. కొనుగోలుదారులు సాధారణంగా చేసే పొరపాట్లు, వాటిని అధిగమించే మార్గాలు ఇక్కడ చూడండి.

**హాల్‌మార్కింగ్ చూడకపోవడం**

బంగారం స్వచ్ఛతకు నిదర్శనం బిఐఎస్ హాల్‌మార్క్. బంగారం కొనేటప్పుడు దానిపై హాల్‌మార్క్ ముద్రతో పాటు 6 అంకెల HUID (Hallmark Unique Identification) నంబర్ ఉందో లేదో తప్పనిసరిగా తనిఖీ చేయాలి. ఈ కోడ్ ఉంటేనే ఆ బంగారం స్వచ్ఛమైనదని అర్థం. BIS Care App ద్వారా ఈ నంబర్‌ను ఉచితంగా వెరిఫై చేసుకోవచ్చు.

**క్యారెట్ వ్యత్యాసం గమనించకపోవడం**

ఆర్నమెంట్ గోల్డ్ సాధారణంగా 22 క్యారెట్లు (22K) లేదా 18 క్యారెట్లలో (18K) ఉంటుంది. 24 క్యారెట్ల బంగారం బిస్కట్లు, కాయిన్ల రూపంలోనే లభిస్తుంది. షాపు యజమానులు 24ఖ ధరను లెక్కించి, మీకు 22ఖ లేదా 18K ఆభరణాలు ఇస్తున్నారేమో సరిచూసుకోవాలి. కొనుగోలు చేసే ఆభరణం ఏ క్యారెట్‌కు చెందినదో బిల్‌లో స్పష్టంగా ఉందో లేదో చూడాలి.

**మేకింగ్ ఛార్జీలు, తరుగు**

ఆభరణాల తయారీకి జివెలర్లు మేకింగ్ ఛార్జీలు, తరుగు పేరుతో కొంత శాతం అదనంగా వసూలు చేస్తారు. ఇది ఒక్కో షాపులో ఒక్కోలా (8శాతం నుండి 25శాతం వరకు) ఉంటుంది. కొనుగోలు చేసే ముందు వివిధ షాపుల్లో మేకింగ్ చార్జీలను పోల్చి చూసుకోవడం మంచిది. అలాగే ఈ ఛార్జీలను తగ్గించమని బేరం ఆడటం మరచిపోవద్దు.

**రాళ్లు, రత్నాల బరువు**

రాళ్లు, ముత్యాలు లేదా డైమండ్స్ ఉన్న బంగారు ఆభరణాలు కొనేటప్పుడు, మొత్తం బరువులో నుంచి రాళ్ల బరువును మినహాయించి కేవలం బంగారానికి మాత్రమే ధర చెల్లించాలి. తిరిగేటప్పుడు లేదా అమ్మేటప్పుడు రాళ్ల విలువను జ్యువెలర్లు పరిగణనలోకి తీసుకోరు.

**పక్కా బిల్లు తీసుకోకపోవడం**

బంగారం కొనుగోలు చేసిన తర్వాత GST, బంగారపు బరువు, క్యారెట్, అప్పటి రేటు, మేకింగ్ ఛార్జీలు స్పష్టంగా నమోదైన పక్కా బిల్లు తప్పకుండా తీసుకోవాలి. రేపు ఆభరణం అమ్మాలన్నా లేదా ఎక్స్ఛేంజ్ చేయాలన్నా ఈ బిల్లే ప్రామాణికం.

# దేశవ్యాప్తంగా యూపీఐ పేమెంట్స్ బంద్ వినియోగదారులకు బిగ్ అలర్ట్ ముందే జాగ్రత్త పడండి




యూపీఐ వాడేవారికి బ్యాడ్ న్యూస్. అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా వ్యాపార సంఘాలు యూపీఐ ఛార్జీలపై ఆందోళనలకు పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా క్యూఆర్ కోడ్, సౌండ్ బాక్స్‌లపై నల్లటి వస్త్రం కప్పి నిరసన తెలియచేయనున్నారు. దీని వల్ల యూపీఐ పేమెంట్స్ చేయడంలో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముంది. కేంద్ర ప్రభుత్వం వ్యాపారుల వద్ద యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధింపునకు సిద్ధమైంది. అక్టోబర్ 15 నుంచి ఈ ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. అయితే ఈ ఛార్జీలపై వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా అక్టోబర్ 2వ తేదీన దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా వ్యాపార సంఘాలు అక్టోబర్ 2న యూపీఐ రహిత దినం పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజు వ్యాపారులు క్యూఆర్ కోడ్, స్కానర్లు, సౌండ్ బాక్సులను నల్లటి వస్త్రంతో కప్పి ఉంచి నిరసన తెలియచేయనున్నారు. చిల్లర వ్యాపారులతో పాటు నగల, వంటనూనె వ్యాపారులు ఈ నిరసనల్లో పాల్గొననున్నారు. అయితే అక్టోబర్ 15వ తేదీ నుంచి ఎండీఆర్ ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. రూ.2 వేలు దాటిన మర్చంట్ పేమెంట్లకు 0.4 శాతం ఎండీఆర్ ఛార్జీలు విధించనున్నారు. గరిష్ట పరిమితి రూ.300 ఫిక్స్ చేశారు. రూ.2 వేల కంటే కంటే తక్కువ చేసే పేమెంట్లు ఉచితంగానే నిర్వహించుకోవచ్చు. ఇక చిన్న వ్యాపారులకు నెలకు రూ.లక్ష పరిమితి వరకు ఉచితంగా చేసుకోవచ్చు. కానీ తక్కువ లాభాలతో నెట్టుకొస్తున్నవారికి యూపీఐ ఛార్జీలు భారంగా మారతాయని వ్యాపారులు చెబుతున్నారు. రిటైలర్లు, పంపిణీదారులు డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని ప్రోత్సహిస్తుండగా.. తాము ఎందుకు అదనపు భారాన్ని ఎందుకు మోయాలని వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు పెట్రోల్ డీలర్లు కూడా తమకు మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఆల్ ఇండియా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్‌తో పెట్రోలియం మంత్రిత్వశాఖ చర్చలు జరుపుతోంది. అలాగే స్టాక్ బ్రోకర్లు కూడా యూపీఐ ఛార్జీలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో సెబీ వారి సమస్యలపై దృష్టి పెట్టింది. ఇక నూనె వ్యాపారులు కూడా అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. డిజిటల్ చెల్లింపులు వినియోగదారుడి నుండి సరఫరాదారుడి వరకు స్పష్టమైన రికార్డును ఉంచుతాయని చెబుతున్నారు. రుసుము విధించడం పారదర్శక వ్యవస్థను ఉపయోగించే వ్యాపారాలను శిక్షించినట్లు అవుతుందని అంటున్నారు. అక్టోబర్ 2న నిరసనలు చేపట్టనుండగా.. ప్రభుత్వం దిగిరాకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం ఎండీఆర్ ఛార్జీల విధింపు నిర్ణయాన్ని వెనక్కి

# ఆధార్ కార్డు వాడేవారికి బిగ్ న్యూస్ ఈ నెల 30 వరకే ఛాన్స్ ఆ తర్వాత ఛార్జీలు కట్టాల్సిందే
















పిల్లల తల్లిదండ్రులకు యూఐడీఏఐ బిగ్ అలర్ట్ జారీ చేసింది. చిన్నారుల ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా అప్డేట్ చేయించాలని తెలిపింది. ఈ మేరకు ఉచితంగా అప్డేట్ చేయించేందుకు మరో ఆరు రోజులు మాత్రమే సమయం ఉంది. ఆ తర్వాత సేవా ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.

చిన్నారుల ఆధార్ కార్డులకు సంబంధించి యూఐడీఏఐ కీలక ప్రకటన జారీ చేసింది. ఐదు నుంచి 17 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు ఆధార్ బయోమెట్రిక్స్ అప్డేట్ చేసుకోవడం తప్పనిసరి. పిల్లల ఆధార్ గుర్తింపును సురక్షితంగా, తాజాగా ఉంచడానికి 5, 15 సంవత్సరాల వయస్సులో పిల్లల ఆధార్ బయోమెట్రిక్స్‌ను అప్డేట్ చేసుకోవడాన్ని యూఐడీఏఐ తప్పనిసరి చేసింది. ప్రస్తుతం ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ఉచితంగా తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ కార్డులను అప్డేట్ చేయించవచ్చు.

**1 / 5**

అయితే సెప్టెంబర్ 30 వరకు మాత్రమే ఉచితంగా పిల్లల బయోమెట్రిక్స్ అప్డేట్ చేయించుకునే వెసులుబాటు ఉంది. ఆ తర్వాత నిర్ణీత రుసుంలు చెల్లించాల్సి ఉంటుంది. ఇంకా ఆరు రోజులు మాత్రమే సమయం ఉండటంతో తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ బయోమెట్రిక్‌ను ఉచితంగా అప్డేట్ చేయించుకోవచ్చు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని యూఐడీఏఐ సూచించింది.

**2 / 5**

పిల్లల బయోమెట్రిక్స్ అప్డేట్ చేసేందుకు దేశవ్యాప్తంగా యూఐడీఏఐ ప్రత్యేక డ్రైవ్ చేపడుతోంది. స్కూల్స్ ,కాలేజీల్లో ప్రత్యేక డ్రైవ్ చేపడుతోంది. ఆగస్ట్ 18 నాటికి దేశవ్యాప్తంగా 1.56 లక్షల స్కూల్స్‌లో స్పెషల్ డ్రైవ్ చేపట్టగా..2 కోట్లమందికిపైగా పిల్లలు ఆధార్ బయోమెట్రిక్స్ అప్డేట్ చేసుకున్నారు. పిల్లలు పెద్దయ్యే కొద్ది శరీరంలో మార్పులు చోటుచేసుకుంటాయి. దీంతో వేలిముద్రలు, ఐరిస్ వంటివి మారతాయి.

**3 / 5**

పిల్లలకు బాల ఆధార్ జారీ చేస్తారు. కేవలం పేరు, ఫొటో, అడ్రస్ మాత్రమే అందులో ఉంటుంది. బయోమెట్రిక్స్ తీసుకోరు. పిల్లలకు ఐదు సంవత్సరాల వచ్చాక బయోమెట్రిక్స్ అప్డేట్ చేయాల్సి ఉంటుంది. అలాగే 15 సంవత్సరాలు వచ్చాక మరోసారి అప్డేట్ చేయించాల్సి ఉంటుంది. దీని వల్ల ఆధార్ ధృవీకరణ సమస్యలు తగ్గుతాయి.

**4 / 5**

అక్టోబర్ 1,2025 నుంచి ఐదు నుంచి 17 సంవత్సరాల వయస్సువారికి ఉచితంగా ఆధార్ బయోమెట్రిక్స్ అప్డేట్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. అయితే సెప్టెంబర్ 30తో ఆ గడువు ముగియనుంది. తల్లిదండ్రులు తమ పిల్లలను సమీపంలోని ఆధార్ సేవా కేంద్రానికి తీసుకెళ్లి అప్డేట్ చేయించాలి. అలాగే స్కూళ్లలో ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరాల్లె కూడా అప్డేట్ చేయించవచ్చు.

# తెలుగు రాష్ట్రాల్లోని రైల్వే ప్రయాణికులకు తీపికబురు దసరా, దీపావళికి ప్రత్యేక రైళ్లు ఈ మార్గాల్లో వెళ్లేవారికి













దసరా, దీపావళికి ఇంటికెళ్లే ప్రయాణికులకు గుడ్ న్యూస్. రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లను ప్రకటిస్తోంది. ఇప్పటికే పలు రూట్లలో స్పెషల్ ట్రైన్లను ప్రకటించగా.. తాజాగా మరో రైలు షెడ్యూల్ వివరాలను వెల్లడించింది. ఈ రైలులో ఇప్పటినుంచే అడ్వాన్స్ రిజర్వేషన్లు మొదలుపెట్టింది. ఈ రైలు టైమింగ్స్ చూద్దాం.

తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు రైల్వేశాఖ గుడ్ నరీ?్యస్ తెలిపింది. త్వరలో దసరా, దీపావళి పండగలు వస్తున్న క్రమంలో ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు ప్రత్యేక రైళ్లను ప్రకటిస్తోంది. ఇప్పటినుంచే అడ్వాన్స్ రిజర్వేషన్లను మొదలుపెడుతోంది. పండక్కి ఇంటికెళ్లే ప్రయాణికులతో రైళ్లల్లో ఎక్కువ రద్దీ ఏర్పడనుంది. సొంతూరుకెళ్లేందుకు ఇప్పటినుంచే ప్లాన్ చేసుకుంటున్నారు.

1 / 5

పండక్కి ఇంటికెళ్లేందుకు టికెట్లను ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. దీంతో రైల్వేశాఖ స్పెషల్ రైళ్లను ప్రకటించడంతో పాటు వాటిల్లో రిజర్వేషన్లకు కూడా అవకాశం కల్పిస్తోంది. తాజాగా సికింద్రాబాద్-కాకినాడ మధ్య ప్రత్యేక రైలును దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ రైళ్ల టైమింగ్స్, స్టాపుల వివరాలను కూడా వెల్లడించారు. ఈ వివరాలేంటో ఇప్పుడు చూద్దాం.

2 / 5

సికింద్రాబాద్-కాకినాడ టౌన్(07039) ప్రత్యేక రైలు అక్టోబర్ 7వ తేదీ నుంచి నవంబర్ 25వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు ప్రతీ బుధవారం సికింద్రాబాద్‌లో 7.10 గంటలకు బయల్దేరి గురువారం ఉదయం 8 గంటలకు కాకినాడ చేరుకుంటుంది. ఇక తిరుగు ప్రయాణంలో కాకినాడ-సికింద్రాబాద్(07040) రైలు కాకినాడలో గురువారం 21.00 గంటలకు బయల్దేరి తర్వాతి రోజు ఉదయం 8.50 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది. ఈ ట్రైన్ అక్టోబర్ 8 నుంచి నవంబర్ 26 వరకు సర్వీసులు అందించనుంది.

3 / 5

ఈ ప్రత్యేక రైలు చర్లపల్లి, నల్లగొండ, మిర్యాలగూడ, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకొట స్టేషన్లలో ఆగనుంది. ఈ రైల్లో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు స్లీపర్, జనరల్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్ నుంచి తెలంగాణలోని పలు ప్రాంతాలతో పాటు ఏపీకి వెళ్లే ప్రయాణికులకు ఈ రైలు ఉపయోగపడనుందని చెప్పవచ్చు. పండుగ సీజన్‌లో రద్దీని తగ్గించేందుకు ఈ రైలును తీసుకొచ్చారు.

4 / 5

ఇక జల్నా-యలహంక మధ్య ప్రత్యేక రైళ్లను మరికొన్ని రోజుల పాటు పొడిగించారు. జల్నా-యలహంక(07601) రైలు అక్టోబర్ 4 నుంచి నవంబర్ 25 వరకు పొడిగించారు. ఇది ప్రతీ ఆదివారం 19.20 గంటలకు జల్నాలో బయల్దేరి.. తర్వాతి రోజు 21.30 గంటలకు యలహంక చేరుకుంటుది. ఇక తిరుగు ప్రయాణంలో 07602 నెంబర్ రైలు యలహంకలో 23.30 గంటలకు బయల్దేరి.. తర్వాతి రోజు 01.00 గంటలకు జల్నా చేరుకుంటుంది.

# దండకారణ్యంలో కార్పొరేట్ యుద్ధం

'మావోయిస్టులపై అంతిమ యుద్ధం' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను చేపట్టింది. అడవంతా పోలీసు క్యాంపులతో నింపేసింది. వేలాది పారామిలటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలతో దండకారణ్యాన్ని కొన్ని రోజులుగా జల్లెడ పడుతున్నది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆయుధాలతో అడవి అణువణువునూ శోధిస్తున్నది. ఆదివాసీ గూడేలను తగలబెడుతున్నది. నిర్దాక్షిణ్యంగా ఎన్‌కౌంటర్ పేరిట పచ్చని అడవిలో నెత్తురుటేర్లను పారిస్తున్నది. మావోయిస్టులను.. అమాయక ఆదివాసీ తెగలను ఊచకోత కోస్తున్నది. మారణహోమాన్ని సృష్టిస్తున్నది. మానవహక్కుల హననానికి పాల్పడుతున్నది. హింసతో, అణచివేతతో అడవిలో కల్లోలం రేపుతున్న గతేడాది జనవరిలో ప్రారంభమైన ఆపరేషన్ కగార్‌లో అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 500 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారంటే ఎంతటి భీతావహ పరిస్థితి నెలకొన్నదో అర్థం చేసుకోవచ్చు. మానవ హక్కుల ఉల్లంఘన ఏ తీరుగా సాగుతున్నదో ఒక అంచనాకు రావచ్చు. మరోవైపు దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ పౌరసమాజం నుంచి అంతే స్థాయిలో డిమాండ్ పెల్లుబుకుతున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ సభలో లక్షలాది జనం సాక్షిగా వేదికపై నుంచి పిలుపునివ్వడంతో రాజకీయవర్గాల్లోనూ ఒక కదలిక ప్రారంభమైంది. కానీ, కేంద్రం మాత్రం మావోయిస్టు నిర్మూలనే కాదు, అడవిలో మానవ మాత్రుడు ఉండకూడదనే ధ్యేయంతోనే ముందుకు సాగుతున్నట్టుగా స్పష్టంగా తెలిసిపోతున్నది. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతున్నది. మరింతకీ ఈ మావోయిస్టులు ఎవరు? ఎక్కడినుంచి వచ్చారు? అడవుల్లో ఎందుకు మగ్గుతున్నారు? ఆయుధాలు ఎందుకు చేపట్టారు? ఆదివాసులతో వారికి అనుబంధమెక్కడది? వారికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకున్న వైరమేమిటి? స్వజాతి జనులపై ఎందుకోసం.. ఎవరికోసం ఈ హింస? ఎవరి వికాసానికీ రక్తపాతం? ఆపరేషన్ కగార్ ఆంతర్యమేంటి? ఎవరికి లాభం? మరెవరికి నష్టం? అనే మౌలిక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాటికి జవాబులు కూడా సుస్పష్టం. మావోయిస్టులు దిగంతాల నుంచి ఊడిపడలేదు. శత్రుదేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులు కాదు. ఈ భారతావని బిడ్డలే. మన సోదరీ సోదరులే. ప్రభుత్వాలకు, వాళ్లకు, మనకు మధ్య ఉన్నది కేవలం సిద్ధాంత వైరుధ్యమే. అది శాంతిభద్రతల సమస్య కాదు. ఒక రాజకీయ ఉద్యమం. దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్షే దానికి కారణం. సూటిగా చెప్పాలంటే భారత రాజ్యాంగంలోని ఆదేశిక స్రూతాల అమలు కోసం ఒక వర్గం తరాలుగా సాగిస్తున్న సాయుధ పోరాటం. బిర్సా ముండా, కుమ్రంభీమ్‌ల ఆశయాల ప్రతిరూపమే నూతన ప్రజాస్వామిక విప్లవం. మరెందుకు మావోయిస్టులపై ఈ ప్రభుత్వాల యుద్ధం అంటారా? దండకారణ్యం గర్భంలో దాగిన లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద కోసం. దశాబ్దాల కిందటనే మైనింగ్ మొదలైనా అదింకా దండకారణ్యమంతటికీ విస్తరించలేదు. అందుకు ప్రధాన కారణం దండకారణ్యాన్ని పొదివి పట్టుకున్న ఆదివాసీలు. ఆ అడవిబిడ్డలకు ఆలంబనగా నిలుస్తున్న మావోయిస్టులు. అందుకే ఖనిజ సంపద దోపిడీకి ఏ అడ్డు లేకుండా చేసుకునేందుకు కార్పొరేట్‌శక్తులు, వాటి అడుగులకు మడుగులొత్తుతున్న కేంద్ర ప్రభుత్వ పాలకులు ఆ ఆదివాసీలు, మావోయిస్టుల ఏరివేతకు కుట్రపూరిత ప్రణాళికలకు సైతం దశాబ్దాల కిందటే తెరలేపాయి. ప్రపంచంలోనే అపారమైన, అత్యంత అరుదైన ఖనిజ నిల్వలకు చిరునామా మన భారతదేశం. అందులోనూ ప్రధానంగా దండకారణ్య ప్రాంతం. మన దేశంలో అటవీ విస్తీర్ణం 2.29 మిలియన్ చ.కి.మీ. ఆ మొత్తం విస్తీర్ణంలో మధ్య భారతంలోని దండకారణ్యం 9.60 శాతం. ఇక ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, పశ్చిమబెంగాల్ తదితర అతిపెద్ద రాష్ట్రాల్లో లక్షలాది చదరపు కిలోమీటర్ల పరిధిలో దండకారణ్యం విస్తరించి ఉన్నది. తెలంగాణ ప్రాంతంలో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలు, ఏపీలో తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఆ పరిధిలోకి వస్తాయి. ఈ అటవీక్షేత్రం లక్షల కోట్ల విలువైన ఖనిజ నిక్షేపాల నిలయం. ఈ దేశ జాతి సంపద. దాని విలువ దశాబ్దకాలం కిందటనే రూ.9 వేల లక్షల కోట్లని ఒక ప్రాథమిక అంచనా. ఇప్పుడది అంతకు రెట్టింపు. ఆ ఖనిజ సంపదపై దశాబ్దాల కిందటనే సామ్రాజ్యవాదుల కన్ను పడింది. 1968లో జపాన్‌కు చెందిన బైలదిల్లా కంపెనీ మైనింగ్ ప్రారంభించి ఇనుప రజను కొల్లగొట్టడం మొదలుపెట్టింది. ఆ తర్వాత టాటా పోస్కో, ఎస్సార్ జిందాల్, రియో టింటో, బీహెచ్‌ఐ, మిట్టల్, వేదాంత రీసోర్సెస్ వంటి విదేశీ కార్పొరేట్ సంస్థలు జతకలిశాయి. ఇప్పుడు ఆ ఖనిజ సంపద దోపిడీకి అదానీ, అంబానీ తదితర దేశీయ కార్పొరేట్ శక్తులు క్యూ కట్టాయి. ఆయా కంపెనీలకు జాతి సంపదను గంపగుత్తగా దోచిపెట్టేందుకు ఢిల్లీ పెద్దలు ఒప్పందాలు చేసుకున్నారు, చేసుకుంటూనే ఉన్నారు. రాబోయే మూడు దశాబ్దాల్లోగా అక్కడి ఖనిజసంపద యావత్‌ను కొల్లగొట్టే లక్ష్యంతో బడా పారిశ్రామికవేత్తలు, వారి కనుసన్నల్లో నడుస్తున్న కేంద్రం ముందుకు సాగుతున్నట్టు స్పష్టంగా తెలిసిపోతున్నది. అదిప్పుడు మరింత విశ్వరూపం దాల్చింది. కాంగ్రెస్ హయాంలో 90వ దశకంలో జన జాగరణ్ పేరిట మొదలైన ఊచకోత ఆ తర్వాత 2005లో సల్వాజుడుంగా రూపాంతరం చెందింది. ఆపై గ్రీన్‌హంట్‌గా, ఆపరేషన్ సమాధాన్ పేరిట ముందుకువచ్చింది. ఇప్పుడు ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రం ఏకంగా అంతిమయుద్ధం ప్రకటించింది. యుద్ధరీతులు మారాయేమో కానీ దమననీతి మాత్రం మారలేదు. రూపమేదైనా వాటి లక్ష్యం ఒక్కటే. మైనింగ్ విస్తరింత. అందుకే అడవి పొత్తిళ్ల నుంచి ఆదివాసీల తరిమివేత. మావోయిస్టుల ఏరివేత. అదిప్పుడు విశ్వరూపం దాల్చింది. కార్పొరేట్ శక్తుల కోసం సాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను ఆపాలని, శాంతిచర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు ఇప్పటికే ప్రకటించారు. ఆ శాంతి కోసం దేశ మేధావివర్గం కూడా గళం విప్పుతున్నది. తాజాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటనతో రాజకీయవర్గాల్లోనూ కదలిక వచ్చింది. అయినప్పటికీ కేంద్రం మాత్రం శాంతిచర్చల ఊసే ఎత్తడం లేదు. ఈ నేపథ్యంలోనే దండకారణ్యంలో శాంతి కోసం ఇప్పుడు పౌర సమాజం కూడా డిమాండ్ చేయాలి. ఎందుకంటే ఆదివాసీల విస్థాపన తర్వాత.. మావోయిస్టులను ఏరివేశాక జరగబోయేది ప్రకృతి వినాశనమే. దండకారణ్యాన్ని ఛిద్రం చేయడమే. పోయేది అడవే కదా? అడవిబిడ్డలే కదా? అని అనుకుంటే అంతకంటే పొరపాటు మరొకటి ఉండదు. భారతదేశంలో ఎక్కడా లేని జీవ వైవిధ్యానికి ఆలవాలం దండకారణ్యం. అనేక నదుల జన్మస్థానం. విస్తారమైన వర్షపాతానికి మూలధారం. భూగర్భజలాల పెంపులోనూ ఈ పర్వతశ్రేణులే కీలకం. లక్షల ఏండ్ల పర్యావరణ సమతుల్యతకు కేంద్రం. మరి ఖనిజ వనరుల కోసం అడవిని నరికేసి, పర్వతాలను పిప్పిచేశాక మిగిలేదంతా క్షామం. అంతేనా మైనింగ్ వ్యర్థాలతో నీరు, గాలి కాలుష్యం. వెరసి అడవంచు గ్రామాల్లో మానవ మనుగడే ఒక ప్రశ్నార్థకం. ఇదేమీ ఊహాజనితం కాదు. అమెజాన్ అడవిని నాశనం చేసుకొని నేడు తీవ్ర కరువు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న బ్రెజిల్ దేశం ఓ సజీవ సాక్ష్యం. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఆఫ్రికా ఖండంలో ఒక్కొక్క దేశం చరిత్ర చెప్తున్న సత్యం. మన దేశ నడిబొడ్డులో ఆ వినాశనం ఇప్పటికే మొదలైంది. అది క్రమంగా విశ్వరూపం దాల్చుతున్నది. అందుకే ఇప్పుడు శాంతికోసమే కాదు, భవిష్యత్తు తరాల భద్రత కోసమూ గళం విప్పాలి. కదం కదపాలి. అడవిని, ఆ అడవిని వెన్నంటి కాపాడుతున్న అడవి బిడ్డల పోరాటానికి బాసటగా నిలవాలి. అది అత్యావశ్యం. మరీ ముఖ్యంగా తెలంగాణ కర్తవ్యం. ఎందుకంటే రాష్ట్ర వరదాయినిగా నిలిచే గోదావరి జలాలకు ప్రాణాధారం. ప్రాణహిత జన్మస్థానం ఆ దండకారణ్యమే.

# మరో పోరాటానికి నాంది



ఉమ్మడి రాష్ట్ర పాలనలో తెలంగాణ సమాజం నాటి పాలకుల అలసత్వంతో అణచివేతకు గురైంది. కరువు- కాటకాలతో భూములు బీళ్లు వారడం, అతివృష్టి-అనావృష్టి, ఆకలి, అప్పులు, దారిద్ర్యం వెంటాడింది. మరోవైపు పంటకు కనీస గిట్టుబాటు ధర లేక రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారు. వందల మీటర్ల లోతు వరకు బోర్లు వేసినా, బావులు తవ్వినా నీటి చుక్క దొరకని దుస్థితి. తెలంగాణ ఎడారిని మరిపించింది. ఆంధ్రా వలసవాద పాలనలో మన బతుకులేమిటో, మన గమనం ఏమిటో తెలియని అయోమయ పరిస్థితి. ఈ నేపథ్యంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను చూసి ఆవేదన చెంది ఒక వేగుచుక్కలాగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వచ్చారు. తెలంగాణ భౌగోళిక, చారిత్రక, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అణచివేతలను వివిధ కోణాల్లో అధ్యయనం చేసి ఉద్యమ వ్యూహాలను రూపొందించుకోవడంలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు. చివరకు తన పదవులకు రాజీనామా చేసి 2001 ఏప్రిల్ 27న జలదృశ్యం వేదికగా టీఆర్ఎస్‌ను స్థాపించి, ప్రజలను ఉద్యమ పథంలో నడిపారు. చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ ఎంత నిబద్ధతతో పని చేశారో.. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికతో అంతే నిబద్ధతతో కృషి చేశారు. ఒకనాడు ఆంధ్రా పాలకులు వ్యవసాయం దండగ అన్న చోటే వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మిషన్ భగీరథ, 24 గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్తు, ఐటీ, పారిశ్రామికరంగాల్లో వృద్ధి, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాల కల్పన, కులవృత్తులకు చేయూత, ఆసరా పింఛన్లు అందజేశారు. దశాబ్దం పాటు కొనసాగిన కేసీఆర్ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయి. వినూత్న పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పును తీసుకొచ్చారు. కానీ, గత దశాబ్ద కాలంగా జరిగిన అభివృద్ధి 16 నెలల కాంగ్రెస్ పాలనలో తిరోగమనం చెందడం బాధాకరం. శాంతియుతంగా సుదీర్ఘ కాలం పోరాటం చేసి, తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన స్వరాష్ట్రాన్ని సాధించి, దశాబ్దం పాటు అధికారంలో ఉండి తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలు జరుపుకొంటున్న వేళ దగాపడిన తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఈ రజతోత్సవ సభ మరో పోరాటానికి నాంది పలుకనున్నది.

# పచ్చని పల్లెల్లో రాజకీయాల చిచ్చు



పల్లెటూరు అంటేనే ప్రకృతి సోయగాలు, అందమైన జీవితం, ఆనందాయక జీవనం, పరస్పర సహకారం, స్నేహబంధాలకు నిలయం. గడిచిన తరాల పల్లె ప్రజలు భేదాభిప్రాయాల కంటే బంధాలు, బంధుత్వాలకు ఎక్కువ విలువిచ్చేవారు. కానీ, రాను రాను కొన్ని పల్లెల్లో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువైంది. కొందరు నేతలు తమ స్వార్థం కోసం పల్లె ప్రజలను కులాలుగా, వర్గాలుగా విడగొడుతున్నారు. వారిలో వారికే చిచ్చుపెట్టి పగలు, ప్రతీకారాలతో కొట్టుకుచచ్చేలా చేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారు. పల్లె గడ్డపై రాజకీయ చిచ్చు నెమ్మదిగా వ్యాపించి, ఐక్యతను చీల్చే విషంలా మారి కల్మషమెరుగని మనుషుల మధ్య విద్వేషాన్ని పెంచుతున్నది. ప్రతి ఎన్నికతో పాటే పల్లెల్లో విభేదాలు, పగలు, ప్రతీకారాలు పెరుగుతున్నాయి. వర్గాలుగా విడిపోయిన ప్రజలు చిన్నచిన్న విషయాలపైనా గొడవ పడుతున్నారు. చివరికి ప్రాణాలు తీయటానికి కూడా వెనకాడని పరిస్థితికి వచ్చారు. ఒకే ఊరిలో రెండు వర్గాలు, రెండు ధ్వజాలు. ఒకే ఉత్సవానికి వేర్వేరు వేదికలు ఉండటం.. మిత్రులుగా ఉన్నవారు శత్రువులుగా, శత్రువులుగా ఉన్నవారు మిత్రులుగా మారడం చూస్తున్నాం. కొన్నిసార్లు బంధువులను కూడా బద్ధ శత్రువులుగా మారుస్తున్నాయి పల్లె రాజకీయాలు. చాలా చోట్ల గ్రామ పంచాయతీ సమావేశాలు అభివృద్ధి చర్చల కోసం కాకుండా పరస్పర ఆరోపణలకు అడ్డాగా మారుతున్నాయి. పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగే సమావేశాల్లో అభివృద్ధి ప్రణాళికల గురించి కంటే పార్టీల గొడవలు, కార్యకర్తల కొట్లాటలు, ఎవరు ఏ పార్టీకి చెందినవారనే విషయాలే ప్రధానాంశాలు అవుతున్నాయి. పల్లెలో పార్టీకో పెద్ద రాజకీయ నాయకుడు, అతని కింద చిన్న నాయకులు.. వారి పంతమే నెగ్గాలనే ఆలోచనలు.. వెరసి గ్రామాభివృద్ధి కుంటుపడి రాజకీయ కక్షలు పెరుగుతున్నాయి. ఈ వర్గ విభేదాల కారణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ, ముఖ్యంగా అర్హులైన వారికి చేరడం లేదు. నిత్యావసర సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కొందరికే పరిమితమవుతున్నాయి. పథకాలు అర్హులైన, అవసరమైన వారి దరి చేరకుండా ఈ వర్గ రాజకీయాలు అడ్డుకుంటున్నాయి. చాలామంది వృద్ధులు, మహిళలు, పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఒకప్పుడు గ్రామాభివృద్ధి కోసం కలలు కన్న యువత రాజకీయ అసహనంతో అట్టుడుకుతున్నారు. వారి హృదయాల్లో నూతన ఆశలు మొలకెత్తాల్సిన సమయంలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. ఊరంతా కలిసికట్టుగా ఎదగాలనే కలలు.. 'మా వర్గమే గెలవాలనే కుటిల కాంక్షలో కనుమరుగైపోతున్నాయి. ఒక పార్టీ గెలిచి మరో పార్టీ ఓడినప్పుడు గ్రామం గెలవదు. గ్రామం గెలవడం అంటే ప్రతి ఇంట్లో వెలుగు నిండటం.. ప్రతి కుటుంబంలో సంపద పెరగడం.. గ్రామంలో పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందడం.. వృద్ధులకు గౌరవం లభించడం.. ప్రభుత్వ పథకాలు బలహీనవర్గాలకు అందడం. ఒక్కమాటలో చెప్పాలంటే గెలుపంటే సామూహిక అభివృద్ధి. రాజకీయాలు చేయడం, పార్టీలకు మద్దతుగా నిలవడం తప్పు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారానే తన భవిష్యత్తును నిర్ణయించే నాయకున్ని ఎన్నుకునే హక్కు ఓటరుకు ఉంది. కానీ, అది గ్రామస్థాయిలో వ్యక్తిగత పగ, ప్రతీకారాలకు సాధనంగా మారడం మాత్రం సరైనది కాదు. అందుకే పల్లె ప్రజలు విచక్షణతో మెలగాలి. పెద్ద పెద్ద నాయకులంతా బాగానే ఉంటారు. కానీ, గ్రామాల్లో సామాన్య కార్యకర్తలు మాత్రం కక్షలతో జీవిస్తుంటారు. ఇలా పగప్రతీకారాలు పెంచుకుంటూపోతే మనుషులు మాత్రమే కాదు, పల్లె కూడా నాశనమవుతుంది. వర్గ, కుల బలహీనతల్ని వదిలి, గ్రామాన్ని బతికించుకోవాలి. అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాక, గ్రామ సమష్టి శ్రేయస్సు కోసం రాజకీయాలు చేయాలి. తాత్కాలికమైన వాటి కోసం బంధాలను, స్నేహాలను దూరం చేసుకోవడం సరికాదు. రాజకీయం ఎప్పుడూ అభివృద్ధి కోసం ఉండాలి. అంతేతప్ప వినాశనానికి కాదు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే ఆస్కారం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఈ రాజకీయ కక్షలను పక్కనపెట్టి.. పల్లెలో సౌభ్రాతృత్వాన్ని, సహకారాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పల్లెను మళ్లీ పచ్చగా, సస్యశ్యామలంగా మార్చాలి. అభివృద్ధి మార్గంలో అందరూ కలిసికట్టుగా సాగడమే ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం.

# డీలిమిటేషన్‌పై గొంతెత్తాలి



సంఖ్యాబలంతో లోక్‌సభ, రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు-2025ను ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. జేడీయూ, టీడీపీ వంటి మిత్రపక్షాల సహకారం బీజేపీకి తోడైంది. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. అయితే వక్ఫ్ బిల్లు విషయంలో దూకుడుగా వెళ్లిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. డీలిమిటేషన్ విషయంలోనూ అలాగే వ్యవహరించే అవకాశమున్నది. ఎన్డీఏ, ఇండియా కూటములతో సంబంధం లేకుండా దక్షిణాది రాష్ట్రాలు కలిసికట్టుగా పోరాడకపోతే.. దక్షిణాది రాష్ట్రాలకు, ఇక్కడి ప్రజలకు తీరని నష్టం జరిగే ప్రమాదముంది. జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన జరిగితే లోక్‌సభ స్థానాల సంఖ్య భారీగా పెరుగుతుంది. అదే జరిగితే ఉత్తరాది రాష్ట్రాలు భారీగా లబ్ధి పొందుతాయి. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, భవిష్యత్తులో దక్షిణాది గళానికి విలువ లేకుండాపోతుంది. 1951-52లో దేశ జనాభా 36 కోట్లు కాగా, అప్పుడు లోక్‌సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశ జనాభా 54 కోట్లు. అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో లోక్‌సభ సీట్ల సంఖ్యకు మరో 25 ఏండ్లపాటు 1971 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణ చేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా.. అప్పటి ప్రధాని వాజపేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్‌సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని భావిస్తున్నది. జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా? అనేది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నది. ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం 80 లోక్‌సభ స్థానాలున్నాయి. పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్ల సంఖ్య 120కి చేరుకునే అవకాశం ఉంది. రాజస్థాన్, బీహార్, మధ్యప్రదేశ్ సహా ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగే ఆస్కారం ఉంది. 1952లో పార్లమెంట్ స్థానాల సంఖ్య 489 ఉన్నప్పుడు, అందులో దక్షిణాది వాటా 25.35 శాతం. 1967లో సీట్ల సంఖ్య 522కి కాగా, దక్షిణాది వాటా 24.13 శాతానికి పడిపోయింది. 1977లో సీట్ల సంఖ్య 545కు చేరగా, దక్షిణాది సీట్ల వాటా 23.85 శాతానికి పడిపోయింది. అయితే, ప్రస్తుతం డీలిమిటేషన్‌తో తెలంగాణలో లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 20కి మాత్రమే పెరుగుతాయి. ఏపీలో 25 నుంచి 28కి, తమిళనాడులో 39 నుంచి 41కి సీట్లు పెరిగే ఆస్కారం ఉంది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటే పార్టీ సులభంగా కేంద్రంలో అధికార పీఠాన్ని కైవసం చేసుకుంటుంది. దీంతో దక్షిణాది రాష్ట్రాలు తమ హక్కులను కోల్పోయే ప్రమాదముంది. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. నిధుల విషయంలోనూ మొదటి నుంచీ అన్యాయం జరుగుతున్నది. ఈ తరుణంలో పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గితే దక్షిణాదిని కేంద్రం అస్సలు పట్టించుకోదు. డీలిమిటేషన్ వల్ల మనకు జరిగే అన్యాయంపై దక్షిణాదికి చెందిన మెజారిటీ రాజకీయ పార్టీలు ఏకమై జేఏసీగా ఏర్పడి పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే తమిళనాడులో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇందులో పాల్గొన్నారు. పలు తీర్మానాలను ఆమోదించి కేంద్రం ముందుంచారు. డీలిమిటేషన్‌ను మరో 25 ఏండ్లు వాయిదా వేయాలన్నది ఇందులో ముఖ్యమైనది. జేఏసీ రెండో సమావేశాన్ని తెలంగాణలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపిన టీడీపీ, జనసేనతోపాటు వైఎస్ఆర్‌సీపీ సైతం ఈ దక్షిణాది రాజకీయ పార్టీల జేఏసీలో యాక్టివ్‌గా కనిపించడం లేదు. సీట్ల వాటాలో దక్షిణాదికి నష్టం జరిగితే అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంటుందని ఆ రాష్ట్రంలోని రాజకీయ పార్టీల నాయకులు గుర్తించాలి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు దక్షిణాదికి అన్యాయం చేసే డీలిమిటేషన్‌పై పోరాడాలి. లేకపోతే ప్రజల ముందు ముద్దాయిలుగా నిలబడాల్సి ఉంటుంది.

# అధ్యక్షుడి ఎంపిక అంతర్మథనం




బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో గతంలో ఆరెస్సెస్‌దే పెత్తనం సాగేది. అయితే, ఇదంతా 2014కు ముందు ముచ్చట. 2014, 2019 ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతు అవసరం లేకుండా బీజేపీని మోదీ సోలోగా ఎప్పుడైతే అధికారంలోకి తీసుకువచ్చారో అప్పట్నుంచి పరిస్థితి మారిపోయింది. కానీ, 2024లో సీన్ మళ్లీ రివర్స్ అయ్యింది. ఈ ఎన్నికల్లో బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో పార్టీ అధ్యక్షుడి ఎంపికలో మోదీ ప్రభావం నామమాత్రంగా మారడంతో.. తమ ఉనికిని చాటుకోవడానికి ఆరెస్సెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. మరోవైపు తమకు నచ్చిన వ్యక్తిని అధ్యక్షుడిగా ప్రకటించాలని మోదీ-షా వర్గం పట్టుబడుతున్నది. వెరసి సంఘ్‌పరివార్ నేతలు, బీజేపీ నాయకుల మధ్య నెలకొన్న ఈ వివాదం కారణంగా బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో తీవ్రమైన జాప్యం నెలకొన్నట్టు అర్థమవుతున్నది. బీజేపీ తర్వాతి అధ్యక్షుడు ఎవరన్న దానిపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఆరెస్సెస్, బీజేపీ నాయకుల మధ్య కుదిరే ఏకాభిప్రాయంపై ఆధారపడే కమలం అధ్యక్షుడి ఎంపిక జరుగుతుందనేది గత అనుభవాలను బట్టి అర్థమవుతున్నది. అయితే, ఈసారి అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తున్నది. మార్చి 30న నాగ్‌పూర్‌లోని ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఆరెస్సెస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ మెమోరియల్‌ను ఆయన సందర్శించారు. అదే సమయంలో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్‌తో మోదీ భేటీ అయ్యారు. దీంతో అధ్యక్షుడి ఎంపిక విషయంలో ఆరెస్సెస్-బీజేపీ మధ్య నెలకొన్న పొరపొచ్చాలకు ముగింపు పలకడంతో పాటు కొత్త అధ్యక్షుడి ఎంపిక త్వరలోనే జరుగుతుందని అందరూ భావించారు. అయితే, అలా జరగలేదు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్-భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో అధ్యక్షుడి ఎంపికకు మరింత సమయం పట్టేలా కనిపిస్తున్నది. 2020లో బీజేపీ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన జగత్ ప్రకాశ్ నడ్డా ఇప్పటికీ ఆ పదవిలో కొనసాగుతున్నారు. బీజేపీలో సాధారణంగా 'వన్ మ్యాన్, వన్ పోస్ట్' అనే నిబంధన ఉంటుంది. అయితే, ఈ సూత్రానికి అతీతంగా నడ్డా అధ్యక్ష పదవితో పాటు ఆరోగ్య మంత్రిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా పలు పదవులను చేపట్టడం గమనార్హం. నిర్ణీత సమయంలో అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియను చేపట్టడం ఆ పార్టీలో ఓ ఆనవాయితీగా, నియమంగా ఉండేది. అయితే, ఈసారి అది గాడి తప్పినట్టు తెలుస్తున్నది. గత చరిత్రను చూసుకుంటే, ఆరెస్సెస్ ఎంపిక చేసిన వ్యక్తినే బీజేపీ అధ్యక్షుడిగా నియమించడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే, గడిచిన పదేండ్లలో చూడని విధంగా నిరుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో అధ్యక్షుడి ఎంపికలో తన ఉనికిని చాటుకోవడానికి, బీజేపీ నియంత్రణను తగ్గించడానికి ఆరెస్సెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మరుసటి ఏడాది దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడుతో పాటు పశ్చిమబెంగాల్‌లో, ఆ తర్వాతి ఏడాది సంఘ్ పరివార్‌కు అడ్డాలుగా పిలిచే యూపీ, గుజరాత్ అసెంబ్లీలకూ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో పార్టీ క్యాడర్‌పై పట్టున్న విశ్వాసపాత్రుడిని అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఆరెస్సెస్ భావిస్తున్నది. ఈ క్రమంలోనే 2024 ఆగస్టులో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నివాసంలో అత్యున్నత స్థాయి భేటీ జరిగింది. ఈ సమావేశంలో జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ అగ్రనేత దత్తాత్రేయ హొసబాలే, ఆరెస్సెస్ సంయుక్త కార్యదర్శి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సంస్థాగత నైపుణ్యాలు కలిగిన వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని ఆరెస్సెస్ ప్రయత్నిస్తుండగా, మోదీ-షా ద్వయం మెప్పు పొందిన వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని బీజేపీ పరివారం పట్టుబడుతున్నది. గడిచిన పదేండ్లలో బీజేపీ అధ్యక్షుడు పార్టీకి సంబంధించిన వ్యక్తిగా కంటే మోదీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యక్తిగా ఎక్కువగా పని చేసినట్టు ఆరెస్సెస్ భావిస్తున్నది. అయితే, ఇప్పుడు ఎంపిక చేసే వ్యక్తి ప్రభుత్వం నీడలో కాకుండా స్వతంత్రంగా పనిచేయాలని సంఘ్ పరివార్ కోరుకుంటున్నది. అడ్మినిస్ట్రేటివ్, ఆర్గనైజేషనల్ స్కిల్స్ కలిగిన సంఘ్ నేత శివరాజ్‌సింగ్ చౌహాన్ లేదా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ లేదా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి సంజయ్ జోషీని బీజేపీ తర్వాతి అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఆరెస్సెస్ భావిస్తున్నది. అయితే, దీనికి భిన్నంగా.. కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్ లేదా భూపేంద్ర యాదవ్ లేదా ధర్మేంద్ర ప్రధాన్‌ను అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టాలని బీజేపీ నాయకత్వం తలపోస్తున్నది. ఒకవేళ, దక్షిణాదికి అవకాశం ఇవ్వాలనుకుంటే.. తెలంగాణ నుంచి ఎవరో ఒకరికి లేదా మహిళకు అవకాశం కల్పించాలనుకుంటే ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి పట్టం కట్టాలని బీజేపీ భావిస్తున్నది. కాగా యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాలకు బీజేపీ అధ్యక్షులను నియమించాల్సి ఉన్నది. ఈ క్రమంలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపికపై ఆరెస్సెస్, బీజేపీ మధ్య చర్చలు త్వరలోనే కొలిక్కివచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.